


# చైతన్యరథం



Voice of the leader


హాట్లెట్ అక్రమాలకు ... 6

ఉత్తరాంధ్ర సుజలాల ... 12
- ... 

... ఆ డ్రైవర్ ... 13

రాయలసీమకు ఏం చేశారు? 14


## నేడు శ్రీశైలానికి చంద్రబాబు

# ఆల్ ది బెస్ట్... అందరూ గెలిచి రావాలి...



- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఫారాలు అందించిన చంద్రబాబు
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన అధినేత
- రాక్షసుడితో యుద్ధం చేస్తున్నాం... సంకల్పంతో ముందుకెళ్లండి
- 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి... ఓటు బదిలీ జరగాలి
- రాష్ట్రానికి ఏం చేశాడో చెప్పుకోలేక జగన్ డ్రామాలు
- ... ప్రజలు ...
- ప్రజాగళానికి విశేష స్పందన జగన్ పతనాన్ని చాటిచెప్తోంది
- టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

2



## ఏ రంగంలోనైనా విజయం సాధించగలిగే సత్తా మహిళలదే!

- చంద్రబాబునాయుడు సీఎం అయితేనే రాష్ట్రానికి గత వైభవం
- అధికారంలో ఉన్నవారికి పాలన చేతగాకే విద్యుత్ ఛార్జీల పెంపు
- స్త్రీశక్తి, మహిళా విద్య, రక్షణ మహిళలతో నారా బ్రాహ్మణి భేటీ

3






## లక్ష్యం!

- ... ప్రతి చేతికి పని... ప్రతి చేనుకు నీరు'
- సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం
- పోలవరాన్ని పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం
- అన్నీ పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ...
- ఎన్డీయే ... రోజులొస్తాయి
- ... పవన్ కళ్యాణ్ ...

6

# అక్కచెల్లెమ్మలకు దిక్కెవ్వరు!?

- 'అక్క'కు 'చెల్లెమ్మ'కు ...
- రోజుకు 72 నేరాలతో ...
- ... మహిళలపై పెరిగిన నేరాలు ... 43.66
- ... 3.96 ...
- మహిళలపై నేరాల ...
- అప్పుడే 26 వేల కోట్లు...
- ... 1.32 లక్షల కోట్లు ...
- ... జగన్ ...

4

# ఆల్ ది బెస్ట్... అందరూ గెలిచి రావాలి...

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఫాంలు అందించిన చంద్రబాబు
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన అధినేత
- రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం... సంకల్పంతో ముందుకెళ్లండి
- 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి... ఓటు బదిలీ జరగాలి
- రాష్ట్రానికి ఏం చేసాడో చెప్పుకోలేకే జగన్ డ్రామాలు
- పెన్షన్ కుట్రలు, గులకరాయి డ్రామాలను ప్రజలు ఛీ కొట్టారు
- ప్రజాగళానికి వస్తున్న స్పందన జగన్ పతనాన్ని చాటిచెప్తోంది
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





అమరావతి, చైతన్యరథం: పార్లమెంట్, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆదివారం బీఫాంలు అందించారు. శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టి అభ్యర్థులకు బీఫాంలు తన చేతుల మీదుగా అందజేశారు. బీఫాంలు అందుకున్న ప్రముఖులలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ, పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమమహేశ్వరరావు, నక్కా ఆనందబాబు ఇతరులు ఉన్నారు. అనంతరం అభ్యర్థులతో చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు కారణంగా కొంతమంది ఆదివారం నాడు బీఫాంలు తీసుకునేందుకు ఉండవల్లికి రాలేపోయారు. వారందరికీ తర్వాత అందజేస్తారు. కాగా దెందులూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థులకు బీఫాంలు అందించలేదు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "బీఫాంలు తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి. ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే అభ్యర్థులు ఎంపిక చేశాం.

రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలన్నదే మన నినాదం. 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి... ఓటు బదిలీ జరగాలి. వైసీపీలో సీటు ఇస్తానన్నా తీసుకోకుండా బయటకు వచ్చారు. వైసీపీ నుండి టీడీపీలోకి మంచి వాళ్లను మాత్రమే తీసుకుని నేను సీట్లు ఇచ్చా. పార్టీలో కొత్తగా చేరిన వారు పార్టీ లైను ప్రకారం నడుచుకోవాలి. ఎన్నికలకు ఇక 22 రోజుల సమయమే ఉంది...ప్రచారానికి 20 రోజులే ఉంది. ఈ 20 రోజులు మీకు ఎంతో కీలకం. నేను ఇప్పటికే 40కి పైగా ప్రజాగళం సభలు నిర్వహించాను. పలు సభలు పవన్ కళ్యాణ్ తోనూ కలిసి నిర్వహించాను. రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం... ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకెళ్లండి. లేనిది ఉన్నట్లు...ఉన్నది లేనట్లు చెప్పడంలో జగన్ నేర్పరి. ప్రతిసారీ సానుభూతితో గెలవాలని చూస్తున్నాడు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు రూ.43 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని సీబీఐ నిర్ధారిస్తే..దాన్ని నిరూపించుకోకుండా తనపై అక్రమ కేసులు పెట్టారని ప్రచారం చేసుకున్నాడు.

జగన్ బస్సుయాత్రలో వాళ్లే కరెంట్ తీసేసుకున్నారు...చీకట్లో నేను దాడి చేయించానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఘటన జరిగిన కొద్ది క్షణాలకే ప్లకార్డులు పట్టుకుని వచ్చి ధర్నాలు చేశారు. రాయి విసిరిన వ్యక్తితో బొండా ఉమా ప్రమేయం ఉందని చెప్పించేలా కుట్రలు చేస్తున్నారు. పెన్షన్ల పంపిణీకి నిధుల్లేకుండా చేసి... వాలంటీర్లతో పంపిణీ చేయొద్దనడంతో పెన్షన్లు ఆగిపోయాయని విష ప్రచారం చేశారు. జగనే అందరినీ అంతం చేయడానికి ప్రయత్నిస్తూ...తనను అంతం చేయడానికి వస్తున్నారని ఎదుటివారిపై బురదజల్లుతున్నారు. అమరావతి, పోలవరంను విధ్వంసం చేశాడు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నాడు. కేడర్ తో ప్రతి అభ్యర్థీ అనుసంధానం కావాలి. అన్ని వర్గాల్లో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. రాష్ట్రంలో మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలకు తెలియజేయండి." అని చంద్రబాబు నాయుడు అన్నారు.

## ఉండి ఎమ్మెల్యే అభ్యర్థిగా రఘురామ: ఐదు చోట్ల అభ్యర్థులను మార్చిన టీడీపీ

అమరావతి: అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో తెదేపా స్వల్ప మార్పులు చేసింది. ఐదు చోట్ల అభ్యర్థిత్వాలను మార్చింది. ఉండి, పాడేరు, మాడుగుల, వెంకటగిరి, మడకశిర స్థానాల్లో ఈ మార్పులు జరిగాయి. ఉండి అభ్యర్థిగా రఘురామ కృష్ణరాజుకు అవకాశం దక్కింది. ఆయనతో పాటు గిడ్డి ఈశ్వరి (పాడేరు), బండారు సత్యనారాయణ మూర్తి (మాడుగుల), ఎంఎస్ రాజు (మడకశిర), కురుగొండ్ల రామకృష్ణ (వెంకటగిరి)కి టికెట్లు ఖరారు చేశారు. పెందుర్తి స్థానం జనసేనకు కేటాయించడంతో అక్కడ మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తికి అవకాశం లభించలేదు. దీంతో మాడుగుల స్థానాన్ని ఆయనకు కేటాయించారు. పాడేరు టికెట్‌ను గతంలో వెంకట రమేశ్ నాయుడుకు కేటాయించగా... మార్పుల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి అవకాశం కల్పించారు. మడకశిర నుంచి సునీల్‌కుమార్ స్థానంలో ఎంఎస్ రాజుకు టికెట్ కేటాయించారు. వెంకటగిరి స్థానాన్ని ఇదివరకు మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకుమార్తె లక్ష్మీప్రియకు ఖరారు చేశారు. మార్పుల్లో భాగంగా అక్కడి నుంచి రామకృష్ణనే అభ్యర్థిగా ప్రకటించారు.

## అనపర్తి బీజేపీ అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

పొత్తులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి సీటును బీజేపికి కేటాయించగా టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డికే టిక్కెట్ ఇవ్వాలని స్థానిక

నాయకత్వం పదే పదే అధిష్టానానికీ విజ్ఞప్తి చేసింది. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అయితే ఇక్కడ తప్పనిసరిగా గెలుస్తారనే నమ్మకం అందరిలోనూ ఉంది. కాగా బీజేపీ ఇక్కడ శివరామకృష్ణంరాజుకు సీటు ఇచ్చింది. అయితే అయన ప్రభావితం చేయలేకపోతున్నారని కూటమి అగ్రనేతల సమావేశంలో భావనకు వచ్చారు. దీంతో బీజేపీ ఆలోచనలో పడి తమ పార్టీ అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని పెట్టాలనే ప్రతిపాదన పెట్టింది. దీనికి రామకృష్ణారెడ్డి కూడా సిద్ధమైపోయినట్లు సమాచారం. అయన ఈరోజో, రేపో బీజేపీలో చేరి అనపర్తి నియోజకవర్గం నుండి అభ్యర్థిగా పోటీ చేయబోతున్నారు.

### పొలిట్‌బ్యూరోలోకి తోట సీతారామలక్ష్మి

ఉండి నుంచి రఘురామకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన నేపథ్యంలో అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంతెన రామరాజును నరసాపురం పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడిగా నియమించారు. ఇప్పటి వరకు అక్కడ పార్లమెంట్ అధ్యక్షురాలిగా కొనసాగిన మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మిని పొలిట్‌బ్యూరోలోకి తీసుకున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.

### బీఫాంల అందజేతలోనూ చంద్రబాబు నూతన ఒరవడి

అత్యంత కీలకమైన 2024 ఎన్నికలకు సంబంధించి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గతానికి భిన్నంగా నూతన ఒవరడితో దూసుకెళ్తున్నారు. గతంలో ఎప్పుడైనా నామినేషన్ల తేదీల వరకు అభ్యర్థుల ఎంపిక కొనసాగేది. కానీ ఈసారి నెల రోజుల ముందుగానే ఒకేసారి 94 మంది అభ్యర్థులను ప్రకటించి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఆ తర్వాత కూడా చకా చకా మిగిలిన జాబితాను ప్రకటించారు. దీంతో అభ్యర్థులంతా ప్రచార కదన రంగంలో దూసుకెళుతున్నారు. ఇక ప్రకటించిన అభ్యర్థులకు బీఫాంలు అందించడంలోనూ చంద్రబాబు నూతన ఒరవడిని సృష్టించారు. గతంలో నామినేషన్ల చివరి తేదీ వరకు బీఫాంల పంపిణీ జరుగుతూనే ఉండేది. కానీ ఈసారి చంద్రబాబు నామినేషన్ల చివరి తేదీకి నాలుగు రోజుల ముందే ప్రకటించిన అభ్యర్థులందరికీ తన చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు అందజేశారు. ప్రతి ఒక్కరితో కలిసి ఫోటోలు దిగారు. వారికి ఎన్నికలకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. అభ్యర్థులు అందరితో కలిసి భోజనాలు చేశారు. చంద్రబాబు అనుసరిస్తున్న ఈ నూతన ఒరవడి టీడీపీ అభ్యర్థులతోపాటు నేతలు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని కల్గిస్తోంది.

## పార్టీకి విధేయతతో.. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి టీడీపీ అభ్యర్థుల ప్రతిజ్ఞ

అభ్యర్థులందరూ బీఫాంలు అందుకున్న తర్వాత వారితో చంద్రబాబు ప్రతిష్ట చేయించారు. ఆ క్రింది విధంగా అందరూ ఒకేసారి ప్రతిజ్ఞ చేశారు.

"తెలుగుదేశంపార్టీ...................శాసనసభ/ పార్లమెంటు అభ్యర్థిగా ఎంపికైన............ అను నేను పార్టీ ఆశయాలకు, సిద్ధాంతాలకు, నిర్ణయాలకు ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని, పార్టీకి విధేయతతో... ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

నాకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన తెలుగుదేశం పార్టీ సాక్షిగా నీతి,నిజాయితీతో, నిరాడంబరంగా ప్రజా సేవకు అంకిత మౌతాను. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నైతిక విలువలతో, కుల, మతవర్గాలకు అతీతంగా సర్వవర్గ సంక్షేమాని కి, ఆదర్శవంతమైన సమాజం కొరకు కృషి చేస్తాను. ప్రజాతీర్పు ద్వారా నాకు సంక్రమించే పదవిని బాధ్యతాయుతంగా స్వీకరించి, దేశ, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తాను.

స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారి ఆశయ సాధనకు పాటు పడుతూ, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తాను. నేడు విధ్వంసమైన మన రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవడంలో భాగస్వామిని అవుతాను. ప్రజల, ప్రభుత్వ ఆస్తులకు, ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తాను. ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర శ్రేయస్సు కోసం అవిశ్రాంతంగా మనసా, వాచా, కర్మేణా కృషి చేస్తానని మనస్సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను" అని ప్రతిజ్ఞ చేయించారు.

చైతన్యరథం

# ఏ రంగంలోనైనా విజయం సాధించగలిగే సత్తా మహిళలదే!



- చంద్రబాబునాయుడు సీఎం అయితేనే రాష్ట్రానికి గత వైభవం
- అధికారంలో ఉన్నవారికి పాలన చేతగాకే విద్యుత్ ఛార్జీల పెంపు
- స్త్రీశక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి భేటీ



మంగళగిరి: భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళ, పిల్లల్ని పెంచడమే కాదు... పెద్ద పెద్ద పరిశ్రమలను నడపడం కూడా మనకు తెలుసునని, మహిళలు ఏరంగంలో అడుగుపెట్టినా విజయం సాధించడం ఖాయం, మహిళాశక్తి మహాశక్తి... స్త్రీ శక్తి లేకపోతే ఈ సృష్టి లేదని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి విటిజెఎస్ డిగ్రీ కళాశాల ఫంక్షన్ హాలులో స్త్రీశక్తి లబ్ధిదారులు, మహిళా మిత్ర, డ్వాక్రా గ్రూపు మహిళలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ... ఎన్టీఆర్ మహిళలకోసం ఎంతోచేశారు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారు, స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించారు, రాష్ట్రంలో మొట్టమొదటగా పద్మావతి మహిళా యూనివర్శిటీ స్థాపించారు. ఆయన బాటలోనే చంద్రబాబునాయుడు మహిళా సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలో పెద్దఎత్తున డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి, దీపం పథకం కింద లక్షలాది మందికి గ్యాస్ కనెక్షన్లు అందించారు. ఇంజనీరింగ్,ప్రొఫెషనల్ కోర్సుల్లో విద్యార్థినులకు రిజర్వేషన్ కల్పించారు. అమరావతి రైతులు చంద్రబాబుపై నమ్మకంతో భూములిచ్చారు, నేడు వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు, వారికి సరిగా కౌలు కూడా అందించడం లేదు. గత అయిదేళ్లుగా అధికారంలో ఉన్న వారికి పాలన చేతగాకపోవడం వల్లే విద్యుత్ ఛార్జీలు విపరీతంగాపెంచారు.గత చంద్రబాబు ప్రభుత్వంలో ఏనాడు కరెంటు ఛార్జీలు పెంచలేదు. సరిగా విద్యుత్ లేకపోవడం వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు కూడా రావడం లేదు. మళ్లీ చంద్రబాబు సిఎం అయ్యాక విద్యుత్ ఛార్జీలు, పన్నుల బాదుడు నుంచి ప్రజలకు ఉపశమనం కలిగిస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షేమం, అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టాలంటే టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వం రావాలి, రాష్ట్రానికి పునర్ వైభవం రావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలి, ఆయన సిఎం అయితే భవిష్యత్ తరాలు బాగుంటాయి.

### మహిళా సాధికారితకు లోకేష్ పెద్దపీట

మహిళా సాధికారితను మాటల్లో కాకుండా నారా లోకేష్ చేతల్లో చూపించారు. అందుకు నేనే ఉదాహరణ, వివాహానంతరం నేను విదేశాల్లో చదువుకోవడానికి ఎంతో ప్రోత్సహించారు. ఈ రోజు నేను హెరిటేజ్, బసవతారకం సంస్థలకు డైరక్టర్‌గా సమర్థవంతంగా నడప గలుగుతున్నాను. నా సక్సెస్ వెనుక నారా లోకేష్ ఉన్నారు. మహిళలు సంతోషంగా ఉండాలన్నదే లోకేష్ ఆశయం. ఆయన హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్‌గా ఉన్నపుడు మహిళారైతుల పిల్లల విద్య, వైద్యం కోసం కోట్లాదిరూపాయలు ఖర్చుచేశారు. 2019 ఎన్నికల్లో లోకేష్ మంగళగిరిలో ఓడిపోయినపుడు మేమంతా ఎంతో బాధపడ్డాం. అయినా మంగళగిరి ప్రజలను కుటుంబసభ్యులుగా భావించి సేవచేశారు. సొంతడబ్బుతో 29సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారు. పేదలకు తోపుడుబళ్లు, పెళ్లికానుకలు, ఆరోగ్య సంజీవని, వీవర్స్ శాల వంటివి ఎన్నో చేపట్టారు.

### స్త్రీశక్తిని బలోపేతం చేయడమే మా లక్ష్యం

అయితే వీటన్నింటిలో మా మనసుకు దగ్గరైంది స్త్రీశక్తి కార్యక్రమం. ఈ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 32 బ్యాచ్ లలో 2వేలమందికి శిక్షణతోపాటు కుట్టుమిషన్లు అందించాం. స్త్రీశక్తి పథకం విజయవంతం కావడం మాకు గర్వంగా ఉంది. ఈ పథకాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లడంపై మాకు విజన్ ఉంది. కేవలం దుస్తులు మాత్రమే కాకుండా బ్యాగ్స్, పిల్లో కవర్స్ వంటివి తయారుచేసి, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. తద్వారా మహిళల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.రాబోయే ఎన్నికల్లో లోకేష్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక స్త్రీశక్తి సంఘాలను నెక్స్ లెవల్‌కి తీసుకెళతారు. ఎటువంటి అధికారం లేకుండా ఇన్ని చేస్తే, ఆయనను గెలిపిస్తే ఎన్ని కార్యక్రమాలు చేయగలరో మహిళలంతా ఆలోచించాలి. నిన్న, ఈ రోజు మిర్చి కంపెనీలో పనిచేసే మహిళా కూలీలు,మల్లె తోటల్లో పనిచేసే మహిళలను కలిసివారి కష్టాలు విన్నాను. అధికధరలు, పెరిగిన విద్యుత్ ఛార్జీలు, పెన్షన్ల కోత,డ్రగ్స్, చీప్ లిక్కర్‌తో మహమ్మారి కారణంగా పడుతున్న ఇబ్బందులు చెప్పారు. రేషన్ దుకాణాల్లో సరిగా రేషన్ కూడా ఇవ్వడం లేదని తెలిపారు. వారి కష్టాలు విన్నాక నేను చాలా బాధపడ్డాను. నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కరించి దేశంలోనే నెం.1గా మంగళగిరిని నిలపాలన్న లోకేష్ సంకల్పం, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నారా బ్రాహ్మణి విజ్ఞప్తిచేశారు.

### స్త్రీశక్తి ద్వారా కుటుంబాలకు ఆసరా

ఈ సందర్భంగా బ్రాహ్మణి ఎదుట పలువురు స్త్రీశక్తి లబ్ధిదారులు తమ మనోభావాలను పంచుకున్నారు. భారతి అనే మహిళ మాట్లాడుతూ.. స్త్రీ శక్తి ద్వారా చేపట్టిన కార్యక్రమాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దూరప్రాంతాల నుంచి కూడా మహిళలు వచ్చి కుట్టుశిక్షణ తీసుకొని నేర్చుకుని వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. కుటుంబానికి మావంతు సాయంగా నిలిచేందుకు శిక్షణ కార్యక్రమాలు దోహదపడ్డాయన్నారు. ఎమ్.నాగమణి అనే మహిళ మాట్లాడుతూ.. తమలాంటి మహిళలు తమ కాళ్లపై తాము నిలబడటానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతోందని చెప్పారు. వరలక్ష్మి మాట్లాడుతూ.. నాకు మిషన్ నేర్చుకోవాలని చిన్నప్పటి నుంచి కోరిక ఉండేది. స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా నారా లోకేష్ మహిళలకు కుట్టుశిక్షణ, బ్యూటీషియన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారని తెలుసుకుని సంతోషించా. నేను టైలరింగ్ నేర్చుకుని నా కల సాకారం చేసుకున్నానని చెప్పారు.





### వైసీపీ వచ్చాక డ్వాక్రా మహిళలపై చిన్నచూపు

వాసంతి మాట్లాడుతూ.. 1995లో మేం డ్వాక్రా సంఘం పెట్టినప్పుడు యూనిట్లు అన్నీ బాగా విజయవంతంగా నడిచాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక డ్వాక్రా మహిళలను చిన్నచూపు చూస్తున్నారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలని కోరారు. చెన్నకేశ్వరి మాట్లాడుతూ.. నేను చంద్రబాబునాయుడు నిర్మించిన టిడ్కో ఇంటి నుంచి వచ్చాను. మా ఉత్పత్తులకు ఎలా మార్కెటింగ్ చేసుకోవాలో తెలియడంలేదు. మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తే మాకు మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందని చెప్పారు. మరో మహిళ మాట్లాడుతూ తమకు బ్యాంకు లింకేజి రుణాలు అందించాలని కోరారు. నారా బ్రాహ్మణి స్పందిస్తూ.. స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన మహిళలు వారి కుటుంబాలకు ఆసరాగా నిలబడటం సంతోషంగా ఉంది. భవిష్యత్ లోనూ మంగళగిరి మహిళలకు అండగా ఉంటాం. ఇది ప్రారంభం మాత్రమేనని ఇలాంటివి మరెన్నో కార్యక్రమాలు చేపడతామన్నారు. నారా లోకేష్ ఎక్కువ సమయం మంగళగిరి నియోజకవర్గానికి కేటాయిస్తున్నారు. కుటుంబ సభ్యులకంటే ఇక్కడి ప్రజలను ఎక్కువగా ప్రేమిస్తారు. రాబోయే ఎన్నికల్లో లోకేష్ ను ఆశీర్వదించాలని కోరారు.

# అక్కచెల్లెమ్మలకు దిక్కెవ్వరు!?

- 'అన్న'కు 'ఒక్కఛాన్స్' ఇచ్చినందుకే ఎన్ని అఘాయిత్యాలో...
- రోజుకు 72 నేరాలతో దక్షిణాదిలో ఫస్ట్
- ఏడాదిలో మహిళలపై పెరిగిన నేరాల శాతం 43.66
- అదే సమయంలో దేశంలో పెరుగుదల 3.96 శాతమే
- మహిళలపై నేరాల రేటులో దేశంలో ఏపీకి 5వ స్థానం
- అమ్మఒడికి 26 వేల కోట్లిచ్చి...
  నాన్న బుడ్డిలో 1.32 లక్షల కోట్లు దోపిడీ
- ఏ బటన్ నొక్కకుండానే జగన్ ఖాతాకి సొమ్ములు

## అమ్మ ఒడి X నాన్న బుడ్డి

ఐదేళ్ళ జగన్ పాలనలో

'అమ్మఒడి'కి ప్రభుత్వ వ్యయం



26,067 కోట్లు

మద్యంపై ప్రజలు చేసిన ఖర్చు



1,24,314 కోట్లు

అమరావతి, చైతన్యరథం: "ఫ్యానుకు ఓటు వేస్తేనే అమ్మ ఒడి". 'మేమంతా సిద్ధం' సభలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు చేస్తున్న హెచ్చరికల్లో ఇదొకటి. పదవుల్లో 50శాతం రిజర్వేషన్, కాంట్రాక్టు పనుల్లోనూ సగం వాటా సహా మహిళలకు సవాలక్ష హామీలు గుప్పిస్తున్నారు సీఎం. వాటిలో చాలా ఇంతకుముందే కొన్ని వందలసార్లు చెప్పారు. ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదో మాత్రం జగన్ చెప్పడంలేదు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రస్తావన కూడా జగన్ తేవడంలేదు. సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తేనే 2024 ఎన్నికల్లో ఓటు అడుగుతానని 2019లో వీధి వీధీ తిరిగి చెప్పిన జగన్‌రెడ్డి, ఆ వాగ్దానాన్ని గోదా ట్లో కలిపేసి నిస్సిగ్గుగా ఆదాయం పెంచుకున్నా రు. ఇప్పుడు అంతకంటే నిర్లజ్జగా మరోసారి మహిళ లను మోసగించేందుకు 'సిద్ధం' అంటున్నారు. ఈ రాష్ట్రం లోని మహిళలకు మరే ముఖ్యమంత్రీ తలపెట్ట నంత విశ్వాస ఘాతుకానికి జగన్‌రెడ్డి పాల్పడ్డారు. ఆ వాగ్దా నాలు చేసింది తానే కాదన్నట్టుగా అపరిచితుడులో 'అల్టర్-ఈగో'లా ప్రవర్తిస్తున్నారు జగన్. మరోవైపు అరాచక పాలన, మద్యప్రకోపం కలగలిసి మహిళలపై అఘాయిత్యాలు అసాధారణంగా పెరిగిపోయాయి.

జగన్‌రెడ్డికి ఎందుకు ఓటు వేయకూడదో... మరీ ముఖ్యంగా మహిళలు ఎందుకు తిరస్కరించాలో చెప్పేం దుకు చాలా కారణాలున్నాయి. మచ్చుకు రెండు అం శాలు తీసుకుందాం. మద్య నిషేధం విధిస్తానని మహి ళలను మోసగించి గతంకంటే అసాధారణ స్థాయిలో అమ్మకాలు జరిపారు. చౌక బ్రాండ్లు, అనధికారిక అమ్మకాలతో ప్రజల ఉసురు తీశారు. జగన్ అరాచక పాలనలో మహిళలపై నేరాలు అసాధారణంగా పెరిగా యి. ఒకవైపు కుటుంబాలు ఆర్థికంగా చితికిపోగా... మరోవైపు అత్యాచారాలు, హత్యలు, వేధింపులు మహిళ లకు శాపాలుగా మారాయి.

### కరోనాను మించి పీక్కుతిన్న జగన్ 'మత్తు' మహమ్మారి

గత ఐదేళ్లలో రాష్ట్రంలో రూ.1,24,314 కోట్ల విలు వైన మద్యం అమ్మకాలు జరిపారు జగన్. ఇది అసాధారణం. 2023-24 ఒక్క సంవత్సరంలోనే రూ.30,078.37 కోట్ల విలువైన మద్యాన్ని ప్రభుత్వం అమ్మింది. ఇది అధికారికంగా జరిపిన అమ్మకాల విలువ మాత్రమే. అనధికారిక అమ్మకాలు దీనికి అదనం. ప్రస్తుతానికి ఆ సంగతి ప్రక్కన పెడదాం. అధికారిక మద్యం అమ్మకాలు కరోనా ఏడాది వినా మిగిలిన సంవత్సరాల్లో విపరీతంగా పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే మద్యం అమ్మకాలు విలువ 2021-22లో 23.9శాతం పెరిగింది. 2022-23లో 12.3శాతం పెరిగింది. ఓవైపు ప్రజలను కరోనా పీడిస్తుంటే మద్యంపై రేట్లు పెంచి జగన్ ప్రభుత్వం మరింతగా పీక్కుతిన్నది. 2021లో కరోనా రెండో వేవ్ రాష్ట్రాన్ని సునామీలా చుట్టింది. ఆ సమయంలో ఏ ప్రభుత్వమైనా ప్రజారోగ్య పరిరక్షణకే ప్రాధాన్యత ఇస్తుంది. కానీ, జగన్ ప్రభుత్వం ఆదాయం పెంచుకోవడానికి ప్రజలనే ఫణంగా పెట్టింది. మద్యం రేట్లను సగటున 37 శాతం పెంచింది. ఫలితంగా మద్యంపై ప్రభుత్వ ఆదాయం ఒక్క ఏడాదిలో రూ.5 వేల కోట్లు పెరిగింది. అమ్మకాలను తగ్గించేందుకే రేట్లు పెంచామన్న జగన్ మాట ఎంత బూటకమంటే... 2021-22లో బీరు, ఇతర మద్యం సీసాల అమ్మకాలు 41.6 శాతం, 41.4 శాతం చొప్పున పెరిగాయి.

### జనం తూగితేనే జగన్ ఖజానా కళకళ

జగన్ పాలనలో మద్యంపై రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చిన ఆదాయం సుమారు రూ.1,07,558 కోట్లు. ఒక్క 2023-24లోనే రూ. 26 వేల కోట్లకు పైగా పన్నుల ఆదాయాన్ని మద్యంపై జగన్ ప్రభుత్వం రాబట్టింది. నగదు లావాదేవీలతో, అనధికారిక అమ్మకాలతో సొంత ఖజానాకు చేరిన ఆదాయం ఎంతనేది జగన్ ప్రభుత్వ పతనం తర్వాత లెక్కలు తేల్చాల్సిందే. ప్రభుత్వమే మద్యం వ్యాపారం నిర్వహించి, నగదు లావాదేవీలను మాత్రమే అనుమ తించి, కేంద్రీకృత పెత్తనంతో సొంతమనుషుల ద్వారా అనధికారిక అమ్మకాలు జరిపించారు. ఏ బటనూ నొక్కకుండానే సుమారు లక్షన్నర కోట్ల సొమ్మును ప్రజల నుంచి ఈ సారాసురులు లాగేసుకున్నారు.

### ఆ 1,24,314 కోట్లు జనం జేబుల్లోనే ఉంటే...!

జగన్‌రెడ్డి మహిళలకు వాగ్దానం చేసినట్టుగా మద్య నిషేధం విధించి ఉంటే... రాష్ట్ర ప్రజలకు ఐదేళ్లలో రూ.1,24,314 కోట్ల సొమ్ము మిగిలేది. అనధికారిక మద్యం అమ్మకాల విలువను కూడా కలిపితే ఈ మొత్తం లక్షన్నర కోట్ల పైమాటే. ఇంత మొత్తం జగన్ ఖజానాకు చేరకుండా జనం జేబుల్లోనే ఉన్నట్టయితే... సుమారు 65లక్షల కుటుంబాల్లో మహిళలకు ఆర్థికం గా వెసులుబాటు లభించేది. ఈ మొత్తంతో కుటుంబా లకు అవసరమైన సరుకులు, వస్తువులు కొనుగోలు చేసివుంటే రాష్ట్రంలో చిన్న వ్యాపారాలు వర్ధిల్లేవి. ప్రభు త్వానికి గౌరవప్రదమైన మార్గంలో పన్నుల ఆదాయ మూ సమకూరేది. లక్షన్నర కోట్ల ప్రజల కష్టార్జితాన్ని ఒకే ఒక్క వాగ్దానభంగంతో వారికి కాకుండా చేశారు జగన్. బరితెగించి మద్యం అమ్మకాలు చేపట్టి ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకున్నారు. ఏమాత్రం జంకూ గొంకూ లేకుండా 'అడగను' అన్న నోటితోనే ఓట్లు అడుగుతున్నారు. 2.65కోట్ల మంది మహిళలను మరోసారి మోసగించడానికి సిద్ధమయ్యారు.

### నాన్న బుడ్డీ వ్యయంలో ఐదో వంతుతో అమ్మ ఒడి!

సీఎం జగన్‌రెడ్డి పదేపదే వల్లెవేస్తున్న 'అమ్మ ఒడి' పథకానికి గత ఐదేళ్లలో ఖర్చు చేసింది ఎంత? 2024 ఏపీ బడ్జెట్ ప్రసంగం ప్రకారం... జగన్ ప్రభుత్వం ఈ పథకానికి ఇప్పటివరకు ఖర్చు చేసింది రూ. 26,067 కోట్లు. అంటే మగాళ్లు మద్యంపై ఖర్చు చేసిన రూ.1,24,314 కోట్లలో సుమారు ఐదోవంతు. మద్యంపై ప్రభుత్వం వసూలు చేసిన పన్నుల మొత్తం (రూ.1,07,558 కోట్ల)లో ఇది 24 శాతం. 'అమ్మ ఒడి'కి ఇచ్చింది 'నాన్న బుడ్డీ'కి పోతున్నదన్న ప్రతిపక్షాల ఆరోపణలు ఒక విధంగా తక్కువే. ఎందుకంటే... 'అమ్మ ఒడి'కి చేరుతున్నది 'నాన్న బుడ్డీ'కి పోతున్న మొత్తంలో ఐదోవంతు మాత్రమే.

మద్యంపై ఆదాయం పెంచుకోవడం అంటే... ప్రజల చేతినుంచి డబ్బు గుంజుకోవడం మాత్రమే కాదు. ప్రజల ఆరోగ్యాన్ని, మహిళల భద్రతను, గౌరవాన్ని ఫణంగా పెట్టి సంపాదించుకోవడమే. రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న నేరాలు ఈ అంశాన్ని రుజువు చేస్తున్నాయి.

### మహిళలపై అఘాయిత్యాల్లో అన్న పాలనే ఫస్ట్!

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు మహిళల పట్ల నేరాంధ్రగా మారింది. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) కొద్దికాలం క్రితం విడుదల చేసిన 2022 నివేదికలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కొన్ని షాకింగ్ వివరాలున్నాయి.

1. మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతంలోనే మొదటిస్థానంలో ఉంది. మనకంటే పెద్ద రాష్ట్రమైన తమిళనాడులో 2022లో మహిళలపై 9207 నేరాలు నమోదు కాగా, మన రాష్ట్రంలో 25,503 నేర సంఘటనలు జరిగాయి.
2. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే... నేరాల సంఖ్యలో పెరుగుదల అసాధారణంగా ఉంది. 2021లో రాష్ట్రంలో మహిళలపై 17,752 నేరాలు జరిగాయి. 2022లో ఈ మొత్తం 43.66 శాతం పెరిగి 25,503కు చేరాయి. ఇంతటి పెరుగుదల మరే రాష్ట్రంలోనూ లేదు. అదే సమయంలో దేశం మొత్తం మీద నేరాల పెరుగుదల 3.96శాతం మాత్రమే.
3. మహిళలపై జరుగుతున్న నేరాల రేటులో దేశం మొత్తంమీద నాలుగు రాష్ట్రాలు మాత్రమే మనకంటే అధ్వాన స్థితిలో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ కంటే మెరుగ్గా ఉన్నాయి.
4. మహిళలపై నేరాలు రేటు ఆంధ్రప్రదేశ్‌లో 96.2గా ఉంటే తమిళనాట అది 24 మాత్రమే. జాతీయ సగటు 66.4గా ఉంది.
5. 2022లో నమోదైన 25,503 కేసులలో అఘాయిత్యాలకు గురైన మహిళల సంఖ్య 26,384. అంటే సగటున రోజుకు 72 మంది కంటే ఎక్కువ మహిళలు వివిధ రకాల అఘాయిత్యాల బారిన పడుతున్నారు.
6. మహిళల గౌరవానికి భంగం కలిగించే వికృత చేష్టలకు సంబంధించి ఏపీలో 3145 కేసులు నమోదయ్యాయి. 3317 మంది మహిళలు బాధితులు. 2022లో దేశం మొత్తం మీద నమోదైన కేసుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 35 శాతం. ఇది మరో అసాధారణ రికార్డు. సామాజిక మాధ్యమాలు వేదికలుగా సొంత చెల్లిపైనే జగన్ గ్యాంగ్ సాగించిన వికృత దాడిని చూశాక, ఇలాంటి రికార్డుల విషయంలో ఆశ్చర్యం అనిపించదు. అన్న పాలనలో అక్కచెల్లెమ్మల గౌరవానికి, భౌతిక స్వేచ్ఛకు విలువ ఇవ్వని ధూర్తులు పెరిగిపోయారన్న విషయం దీంతో అర్థమవుతోంది.
7. అన్న పాలనలో ఆడపడుచులపై అఘాయిత్యాలకు సంబంధించిన దర్యాప్తులు కూడా నత్తనడకన సాగుతున్నాయి. 2021లో నమోదైన 14,762 కేసులలో దర్యాప్తు పెండింగ్‌లో ఉండగా, కొత్తగా నమోదైన కేసులతో కలిపి 2022లో మొత్తం 40267కి చేరాయి.

నేరాల్లో కరుడుగట్టినవారు ఎంత ఘాతుకాన్నైనా అవలీలగా చేస్తారు. అసత్య ప్రేలాపనలలో ఆరితేరిన వారు నిస్సంకోచంగా, నిస్సిగ్గుగా ఎంతకైనా దిగజారతారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అనుభవపూర్వకంగా తెలుసుకున్నది.

"అన్న వచ్చాడు... మాట తప్పాడు. అన్న వచ్చాడు... అరాచకంగా పాలించాడు. అన్న వచ్చాడు... అఘాయిత్యాలను పెంచాడు". ఇప్పుడా దుష్టత్వాన్ని మరిపించడానికి జగన్మోహన్‌రెడ్డి 'సిద్ధ'మయ్యారు. పాత పద్ధతిలోనే ప్రజలను కులాలు, మతాలుగా విభజించి రెచ్చగొట్టి లబ్ధిపొందడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. అన్న అరాజకం పాలబడ్డ మహిళల్లో వర్గతారతమ్యం ఏమీలేదు. అందరిదీ బాధిత కులమే. మద్యానికి అన్ని మతాల మహిళలూ బాధితులే. అన్నకు ఓటు వేస్తే మరిన్ని అఘాయిత్యాలకు బాట వేసినట్టే. అన్నకు ఓటేస్తే ఉన్నదీ పోతుంది!

### ఆంధ్రప్రదేశ్ మహిళలపై నేరాల్లో పెరుగుదల




### మహిళలపై నేరాలలో దక్షిణాదిలో టాప్ ఆంధ్రప్రదేశ్



# మూడుముక్కలాటతో ప్రజల బతుకులు ఛిద్రం

- కక్షపూరిత రాజకీయాలకు ప్రజలే బుద్ధిచెబుతారు
- సమర్థుడైన పాలకుడు ఉంటేనే సుపరిపాలన!
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నారా బ్రాహ్మణి

మంగళగిరి, చైతన్యరథం: సమర్థుడైన పాలకుడు ఉంటేనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని, గత అయిదేళ్లుగా రాష్ట్రంలో పాలనసాగిస్తున్నవారు మూడు ముక్కలాటతో ప్రజల బతుకులను ఛిద్రం చేశారని శ్రీమతి నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రూరల్ బేతపూడి మల్లె తోటల్లో పనిచేస్తున్న మహిళా కూలీలను కలిసిన బ్రాహ్మణి... వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ... ఒకప్పుడు రాళ్లురప్పలతో నిండిన హైదరాబాద్‌ను హైటెక్ సిటీ నిర్మాణం ద్వారా విశ్వనగరంగా మార్చిన దార్శనికుడు చంద్రబాబు నాయుడు. ఎల్లప్పుడూ ప్రజాక్షేమాన్ని కాంక్షించే చంద్రబాబుపై తప్పుడు కేసులుపెట్టి 53 రోజులపాటు అక్రమంగా జైలులో నిర్బంధించారు. కక్షపూరిత రాజకీయాలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి, భద్రతలేక భయంతో బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. నాసిరకం మద్యం కారణంగా నిరుపేద కుటుంబాలు నాశన మవుతున్నాయి. ఒకప్పుడు అన్నపూర్ణగా ఉన్న



రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి క్యాపిటల్‌గా మార్చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతారు. భారీగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి పన్నులు, కరెంటుబిల్లులతో ప్రజలపై భారం మోపారు. అమరావతి విధ్వంసంతో ఇక్కడి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. పేద, మధ్య తరగతి ప్రజల ఆదాయాలు పడిపోయాయి. రాబోయే ఎన్నికల్లో అందరి ఆశీస్సులతో చంద్రబాబు సీఎం అయ్యాక రాజధాని నిర్మాణం చేపట్టి అమరావతి ప్రాంతానికి గతవైభవం తెస్తారు. రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తారు. రాష్ట్రప్రజలు రెండునెలలు ఓపికపడితే ప్రజాప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. అన్నివర్గాల ప్రజల కష్టాలు తీరుతాయి. మంగళగిరి నియోజకవర్గంలో ఇబ్బందుల్లో ఉన్న చేనేతలను ఆదుకునేందుకు నారా లోకేష్ టాటా తనేరియాతో ఒప్పందం చేసుకుని వీవర్స్ శాలను ఏర్పాటుచేశారు. అధునాతన మగ్గాలు, డిజైన్లతోపాటు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి చేనేతల ఆదాయం పెంచేందుకు కృషిచేస్తున్నారు. నారా లోకేష్ చేస్తున్న మంచి పనుల్లో ఇదో చిన్న కార్యక్రమం మాత్రమే. లోకేష్ విజన్ అమలైతే మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గం దేశంలోనే నెం.1గా తయారవుతుందని నారా బ్రాహ్మణి చెప్పారు.

# రోజంతా కష్టపడినా బతుకుబండి లాగలేకపోతున్నాం



- పెరిగిన ధరలు, కరెంటు బిల్లులు భారంగా మారాయి
- నారా బ్రాహ్మణి ఎదుట మల్లెతోట మహిళా కూలీల ఆవేదన
- చంద్రబాబు వస్తారు... ప్రజల కష్టాలు తీరుస్తారని బ్రాహ్మణి భరోసా

మంగళగిరి, చైతన్యరథం: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటిపన్నులు, కరెంటు బిల్లులు భారంగా మారాయని, రోజంతా కష్టపడినా బతుకుబండి లాగడం కష్టంగా ఉందని మహిళా కూలీలు ఆవేదన చెందారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రూరల్ బేతపూడి మల్లెతోటల్లో పనిచేస్తున్న మహిళా కూలీలతో నారా బ్రాహ్మణి సమావేశమై వారి కష్టాలను తెలుసుకున్నారు. మల్లెతోటల వద్ద రాజధాని రైతులు, మహిళా కూలీలు ఘనస్వాగతం పలికారు.

అనంతరం బ్రాహ్మణి ఎదుట వారు తమ గోడు వెళ్లబోసుకున్నారు. బేతపూడికి చెందిన దుర్గ మాట్లాడుతూ... నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గత ప్రభుత్వంలో కందిపప్పు కేజీ రూ.70 ఉంటే.. నేడు రూ.170 వరకు పలుకుతోంది.కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ కట్ చేస్తున్నారని వాపోయింది. మా కోడలు బి.ఈడి చదువుకుంది, ఉద్యోగం లేదు, చంద్రబాబు సీఎం అయితే తమ బిడ్డల భవిష్యత్ బాగుంటుందని తెలిపింది.











## రెండునెలలు ఓపికపట్టండి: నారా బ్రాహ్మణి

నారా బ్రాహ్మణి స్పందిస్తూ... మీ కష్టాలు వింటుంటే ఎంతో బాధగా ఉంది. రెండునెలలు ఓపికపట్టండి. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వస్తారు, మీ కష్టాలన్నీ తీరుస్తారు. మల్లెతోటల్లో పనిచేస్తున్న మహిళలు ఖాళీ సమయంలో తాము ఏర్పాటుచేసిన స్త్రీశక్తి కేంద్రాల శిక్షణ తీసుకొని అదనపు ఆదాయం పొందాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నారా లోకేష్ గతఅయిదేళ్లుగా సొంత నిధులతో 29 సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మహిళల స్వయం ఉపాధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. మీ ప్రేమాభిమానాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. రాబోయే ఎన్నికల్లో లోకేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి, మంగళగిరిని దేశంలోనే నెం.1 తయారు చేస్తారని బ్రాహ్మణి పేర్కొన్నారు.

## రాజధాని కూలీలకు పెన్షన్లు ఇవ్వడం లేదు

చెరుకు కనకదుర్గ అనే మహిళ మాట్లాడుతూ... రాజధాని ప్రాంతంలో భూమిలేని వారికి గతంలో ప్రకటించిన పెన్షన్లను రెండేళ్లుగా ఇవ్వడం లేదు. అమరావతి పనులను నిలిపివేయడంతో మా బిడ్డలకు ఉద్యోగాల్లేక కూరగాయలు, చిరువ్యాపారాలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. కురగల్లుకు చెందిన వీరరాఘవమ్మ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రాజధాని కూలీలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఇచ్చేవారు. జగన్ వచ్చిన తర్వాత రూ.5వేలు ఇస్తామని హామీ నెరవేర్చకపోగా, గతంలో ఇచ్చే పెన్షన్ కూడా సరిగా ఇవ్వడంలేదు. పనుల్లేక చాలీ, చాలనీ ఆదాయంతో భారంగా జీవనం సాగిస్తున్నామని చెప్పింది.

## రేషన్ బియ్యం సరిగా ఇవ్వడంలేదు

నవులూరుకు చెందిన కోవూరి పద్మ మాట్లాడుతూ... రేషన్ బళ్ల ద్వారా బియ్యం సరిగా ఇవ్వడం లేదు. తాము పనుల్లేక వచ్చినపుడు ఆ బళ్లు వచ్చి వెళ్తున్నాయి. కొన్నిసార్లు ప్లాస్టిక్ తో కూడిన కల్తీ బియ్యం వస్తున్నాయి. అవి నీళ్లలో నానబెడితే పైకి తేలుతున్నాయి. తినడానికి పనికిరాని బియ్యం ఇస్తున్నారు. గత నాలుగైదేళ్లుగా ఎటువంటి పనుల్లేక ఇబ్బందిపడుతున్న తమకు రేషన్ బియ్యం కూడా సరిగా ఇవ్వకపోతే ఎలా బతకాలని కన్నీళ్ల పర్యంతమైంది. గతంలో రేషన్ తో పాటు ఇతర నిత్యావసర సరుకులు అందించేవారు. నేడు అవన్నీ నిలిచిపోయాయి. మాకు సక్రమంగా రేషన్ అందేలా చూడాలని కోరింది.

## రాజధానికి భూములిచ్చి పూలు అమ్ముకుంటున్నాం

రాజధానికి భూములిచ్చిన జూటా వెంకటేశ్వరమ్మ అనే మహిళా రైతు మాట్లాడుతూ రాజధానికి మేము 6ఎకరాల భూమి ఇచ్చాం, గత మూడేళ్లుగా కౌలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రాజధాని కోసం ఆనాడు మేం భూములు ఇచ్చాం. మా పొలాల్లో చెట్లు కూడా పీకేశారు. పిల్లలకు జాబులు వస్తాయని భావించి విలువైన పొలాలను ఇచ్చాం. గత అయిదేళ్లుగా పనులు కొనసాగించకుండా రాజధానిని ధ్వంసం చేయడంతో పనుల్లేక మా బిడ్డలు పూలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. రేషన్ కార్డులుకూడా లేవని ఆవేదన వ్యక్తం చేసింది.

# కోతల్లేని సంక్షేమం లక్ష్యం!

- కూటమి నినాదం.. 'ప్రతి చేతికి పని... ప్రతి చేనుకు నీరు'
- సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం
- పోలవరాన్ని పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం
- ఆక్వా సాగుకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటాం
- ఎన్డీయే సర్కారుతో స్వేచ్ఛగా జీవించే రోజులొస్తాయి
- నరసాపురం వారాహి విజయభేరిలో పవన్ కళ్యాణ్ ఉద్ఘాటన





నరసాపురం (చైతన్యరథం): చేతికి పని-చేనుకు నీరు లక్ష్యంతో జనసేన- తెలుగుదేశం-బీజేపీ కూటమి పనిచేస్తుందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అధికారంలోకి రాగానే వైసీపీని మించి సంక్షేమ పథకాలు అందిస్తామని, అభివృద్ధిపై దృష్టి పెడతామని హామీ ఇచ్చారు. జీవనాడి పోలవరాన్ని పూర్తి చేసి, నదుల అనుసంధానంతో బీడు భూములను సస్యశ్యామలంగా మారుస్తామన్నారు. చేతి వృత్తులు, కుల వృత్తులకు పెద్దపీట వేస్తామని, 50 ఏళ్లు దాటిన బీసీకి ఒకటినే రూ.4వేలు ఫించన్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం నరసాపురంలో వారాహి విజయ భేరి బహిరంగ సభలో భారీ జనసందోహాన్ని ఉద్దేశించి పవన్ కల్యాణ్ మాట్లాడారు.

## నరసాపురంతో ఎంతో అనుబంధం

నరసాపురంతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఎన్నో తీపి గుర్తులు నాకు ఈ ప్రాంతంతో ఉన్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బొమ్మిడి నాయకర్ తక్కువ ఓట్లతో ఓడిపోయారు. ఈసారి ఆయన్ను ఇక్కడ నుంచి భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించాలి. జనసేన పార్టీ దశాబ్దకాలం ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడింది. మధ్యతరగతి నుంచి వచ్చిన నాలాంటి వాడికి డబ్బు మదం, గుండాగిరి, దోపిడీ వ్యవహారాలు చేసే జగన్ పార్టీని ఎదుర్కోవాలంటే ఎంత సత్తా కావాలో ఒక్కసారి ఆలోచించండి. చిన్న చిన్న టౌన్లలో పెరిగాను. సామాన్యుడు పడుతున్న కష్టాలు తెలుసు. రెండుచోట్ల ఓడిపోయినా ఈ రోజు మీముందు నిలబడ్డానంటే దానికి కారణం మీరు చూపించిన ప్రేమ, అభిమానాలే అని పవన్ వ్యాఖ్యానించారు.

## సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరిగెట్టిస్తాం

2024 సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకమైనవి. మన భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరం. అందుకే బీజేపీని కూటమిలోకి తీసుకొచ్చాం. జగన్‌మీద ఉన్నట్లు మా మీద అవినీతి కేసులు లేవు. మేము కేంద్రాన్ని ఏదైనా అడిగితే ఏపీ అభివృద్ధి గురించి అడుగుతాం తప్ప... వ్యక్తిగత సహాయాలు అడగాల్సిన అవసరం లేదు. కూటమిలోకి రాకముందు బీజేపీ పెద్దలను ఒకటే అడిగాను... 5 కోట్ల మంది ఆంధ్రులకు అండగా నిలబడాలి అని. పెద్ద మనసుతో వాళ్లు ముందుకొచ్చారని పవన్ స్పష్టం చేశారు.

## హామీలు అమలుకు జనసేన బాధ్యత తీసుకొంటుంది

ఆంధ్ర అభివృద్ధి లక్ష్యంతో కూటమి పని చేస్తుంది. అధికారంలోకి రాగానే -చదువుకునే పిల్లలకు ఏటా రూ.15వేలు, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు, ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలెండర్లు, ప్రతి మహిళకు ఏటా 15వేలు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. పేదల కడుపునింపే అన్న క్యాంటీన్లు, డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. బీసీల రిజర్వేషన్లను తిరిగి 34శాతానికి పెంచుతామని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నిధులను సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ లేసులు, అల్లికలు చేసే మహిళలకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి ఆర్థిక సాధికారత కలిగేలా చూస్తామన్నారు. కూటమి హామీల అమలు బాధ్యత జనసేన తీసుకొంటుంది. అన్నిటికంటే ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పవన్ హామీ ఇచ్చారు.

## ఆక్వారంగాన్ని వైసీపీ నిలువునా ముంచేసింది

వశిష్ట గోదావరిపై వారధి నిర్మించాలని ఈ ప్రాంత వాసుల దశాబ్దాల కల. ఆ కలను కూటమి ప్రభుత్వం సాకారం చేస్తుంది. వశిష్ట వారధి నిర్మించకుండా ఓట్లు అడగబోమని వైసీపీ నాయకులు గత ఎన్నికల్లో చెప్పారు. వాళ్లు ఓట్లు అడగడానికి మన ఇంటికి వస్తే వంతెన నిర్మించ లేదు, ఓట్లు అడిగే హక్కు లేదని చెప్పండి అని పవన్ పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఆక్వా పరిశ్రమను నిండా ముంచిందని, ఏటా వేలాది కోట్లు విదేశీ మారకద్రవ్యం తెచ్చిపెట్టే ఆక్వారంగాన్ని జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. మద్దతు ధర సంగతి పక్కనబెడితే, ఇవ్వాల్సిన రాయితీలకే జగన్ ప్రభుత్వం ఎగనామం పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆక్వా సాగుకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఆక్వా రైతులకు ఇస్తున్న రూ.1.50 పైసల విద్యుత్ సబ్సిడీ అమలులో జోన్ పరిధి నిబంధన తొలగిస్తాం. నాణ్యతమైన సీడు రైతులకు లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. మత్స్యకారులు పక్క రాష్ట్రాలకు వలసపోకుండా జెట్టీలు నిర్మిస్తామన్నారు. 70 లక్షల మంది మత్స్యకారుల కడుపుకొట్టడానికి వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 217 తీసుకొస్తే... దానిని వ్యతిరేకించాం. నరసాపురం వేదికగానే చింపేశాం. కూటమి అధికారంలోకి రాగానే జీవోను రద్దు చేస్తామని పవన్ ప్రకటించారు. నా వెనక మత్స్యకారులు నిలబడ్డారు. మీ కోసం బలంగా నిలబడతానని పవన్ హామీ ఇచ్చారు.

## జగన్ పెంపుడు కుక్కలు మొరుగుతాయి

అన్ని కులాలు, వర్గాలు బాగుండాలని కోరుకునే మనిషిని. ఏ ఒక్క కులం, వర్గం కోసం జనసేనను స్థాపించలేదు. ప్రపంచంలో నేను ఏ మూలకు వెళ్లినా కులాలు, మతాలకు అతీతంగా ప్రేమిస్తారు. అందరివల్ల ఎదిగిన నేను ఏ ఒక్క కులం కోసమో ఎందుకు పని చేస్తాను..? అని ప్రశ్నించారు. జగన్ చిల్లర రాజకీయాలు చూస్తే జాలేస్తుంది. నన్ను నా కులం నాయకులతో తిట్టిస్తాడు. ఆయన శివశివాని స్కూల్లో పేపర్లు లీక్ చేస్తున్నప్పుడు నేను విప్లవ నాయకుల గురించి చదువుతున్నాను. నన్ను మీరెంత కవ్వించినా సహనం కోల్పోను. రాజ్యాంగం నమ్మినవాడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుదో జగన్‌కు చూపిస్తాను. ఏదైనా మాట్లాడితే నా సామాజికవర్గానికి చెందిన జగన్ పెంపుడు కుక్కలు బయటకు వచ్చి మొరుగుతాయి. మేము మేము కాపులం ఏమైనా అనుచ్చొ అనుకుంటున్నారేమో... నాలుక పీకేస్తా జాగ్రత్త అని పవన్ హెచ్చరించారు.

## సజ్జలా... ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడండి

అజాతశత్రువులాంటి చిరంజీవిపై సజ్జల రామకృష్ణరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కూటమి అభ్యర్థులైన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌లకు మద్దతుగా చిరంజీవి మాట్లాడితే... ఆయనపై అవాకులు చవాకులు పేలుతున్నారు. సజ్జలా.. మా అన్నయ్య చిరంజీవి జోలికి రావొద్దు. ఆయన కాంగ్రెస్‌లో ఉంటారో ఇంకో పార్టీకి మద్దతిస్తారో ఆయనిష్టం. ఇంకోసారి చిరంజీవి గురించి, రాష్ట్ర ప్రజల గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళుదగ్గర పెట్టుకోండి అని పవన్ తీవ్రస్వరంతో హెచ్చరించారు.

## కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

జగన్ కులాలను విడగొడితే నేను ఏకం చేస్తాను. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తే ... చంపిన వ్యక్తిని జక్కంపూడి రాజా భుజాల మీద ఎత్తుకొని ఊరేగించాడు. ఇది ఎంత దుహంకారం. బ్లేడ్ బ్యాచ్‌లు, రౌడీ మూకలను పెట్టి ప్రజలను నియంత్రించాలని చూస్తున్నారు. విప్లవ భావాలున్న వ్యక్తి రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో మీకు చూపిస్తానని హెచ్చరించారు. మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. వాళ్ల మీద ఈగ కూడా వాల్లనివ్వం. ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో అన్యమత ప్రచారాలు వద్దని చెప్పాను తప్ప ... మత ప్రచారం తప్పని ఏనాడూ చెప్పలేదని పవన్ స్పష్టతనిచ్చారు. నరసాపురం లోక్‌సభ అభ్యర్థిగా కూటమి తరఫున భూపతిరాజు శ్రీనివాస వర్మ, నరసాపురం శాసన సభ నుంచి బొమ్మిడి నాయకర్ పోటీ చేస్తున్నారని, భారీ మెజార్టీతో గెలిపించాలని పవన్ కల్యాణ్ కోరారు.

---

# పోస్టల్ బ్యాలెట్లను తగ్గించేందుకు కుట్ర

- వైసీపీకి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యోగులు
- ఎన్నికల కోడ్ వచ్చినా వైసీపీకి కొమ్ము కాస్తున్న అధికారులు
- ఫారం12లను తీసుకోని అధికారులపై చర్యలు తప్పవు
- టీడీపీ విజ్ఞప్తితో పోస్టల్ బ్యాలెట్‌పై ఈసీ నూతన ఆదేశాలు
- ఫారమ్ 12లను ఉద్యోగుల నుండి తీసుకోవాల్సిన బాధ్యత నియోజక వర్గాల్లోనీ ఏఆర్వో, ఆర్వోలదే
- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు

అమరావతి, చైతన్యరథం: వైసీపీకి గుణపాఠం చెప్పేందుకు ఉద్యోగస్తులు సిద్ధం అయ్యారని తెలిసే పోస్టల్ బల్లెట్లపై కుట్రలకు తెరలేపారని టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరు అశోక్‌బాబు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా జగన్ ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారు. టీడీపీకి ఓట్లు వేస్తారనే భయంతో పోస్టల్ బ్యాలెట్ ను తగ్గించేందుకు కొందరు అధికారులతో చేతులు కలిపి వైసీపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగులను చూసి జగన్‌రెడ్డి వణికి పోతున్నాడని అశోక్‌బాబు అన్నారు. జగన్‌రెడ్డి కోసం పనిచేస్తున్న కొంత మంది అధికారులు ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు కాకుండా చేసేందుకు అయోమయానికి గురి చేస్తూ.. ఎలక్షన్ కమిషన్ సర్క్యులర్ అందకుండా చేశారన్నారు. ఆదేశాలు లేవంటూ ఫారం12లను తీసుకోవడం లేదని, ఫారం 12లను తీసుకున్నా ఎక్నాలెడ్జ్ మెంట్ ఇవ్వడం లేదన్నారు.



## నోడల్ ఆఫీసర్లపై లేని స్పష్టత

నోడల్ ఆఫీసర్లు ఎవరో ఇంకా స్పష్టత లేకుండా ఉందన్నారు. కొన్ని చోట్ల నోడల్ ఆఫీసర్లను ఇంకా నియమించలేదన్నారు. వెంటనే జిల్లా అధికారులు చర్యలు తీసుకుని నోడల్ అధికారులను నియమించి నోడల్ ఆఫీసర్ ఎవరో కింది స్థాయి అధికారులకు తెలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఫారమ్ 12ను ఉద్యోగస్తుల నుండి తీసుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గాల్లో డూటీలోఉన్న ఏఆర్వో, ఆర్వోలదేనని తెలిపారు. దీనిపై నిర్లక్ష్యంగా ఉంటే మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఉద్యోగస్తులు ఫారం 12 ఇచ్చేటప్పుడు ఖచ్చితంగా ఎక్నాలెడ్జ్ మెంట్ తీసుకోవాలని సూచించారు. వైసీపీ ఉద్యోగుల ఓట్లపై కుట్ర చేస్తుందన్నారు. దీన్ని ఉద్యోగ సంఘాలు, ఉద్యోగస్తులు గమనించాలన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఉద్యోగ రీత్యా అధికారులు ఎవరైనా నియోజకవర్గంలో ఉన్నా ఫారం 12కాపీలను తీసు కోవాల్సిన బాధ్యత ఏఆర్వో, ఆర్వోలపై ఉందన్నారు. ఖచ్చితంగా వారికి అందజేయాలన్నారు. మార్చి 26నుండి వెలగపూడి సచివాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫారం12పై పనిచేసేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దీంతో నియోజకవర్గాల ఫారం 12లు అన్నీకూడా ఆ నియోజకవర్గాలకు వెళతాయి అని స్పష్టంచేశారు. ఉద్యోగులకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. టీడీపీ ప్రభుత్వంతోనే ఉద్యోగులకు మంచి జరిగిందని, భవిష్యత్తులో కూడా జరుగుతుందని అశోక్‌బాబు అన్నారు.

# బీ ఫాంలు అందుకున్న ఎంపీ అభ్యర్థులు



కింజరపు రామ్మోహన్‌నాయుడు
(శ్రీకాకుళం)



యం.భరత్
(విశాఖపట్నం)



అంబికా లక్ష్మీనారాయణ
(అనంతపురం)



పెమ్మసాని చంద్రశేఖర్
(గుంటూరు)



బైరెడ్డి శబరి
(నంద్యాల)



గంటి హరీష్
(అమలాపురం)



కేశినేని శివనాథ్ (చిన్ని)
(విజయవాడ)



టి. కృష్ణ ప్రసాద్
(బాపట్ల)



దగ్గుమళ్ల ప్రసాదరావు
(చిత్తూరు)



పుట్టా మహేష్ యాదవ్
(ఏలూరు)



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
(నెల్లూరు)




బస్తీపాటి నాగరాజు
(కర్నూలు)



సి.హెచ్. భూపేష్‌రెడ్డి
(కడప)

# బీ ఫాంలు అందుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు



నారా చంద్రబాబునాయుడు
(కుప్పం)



కింజరపు అచ్చెన్నాయుడు
(టెక్కలి)



నారా లోకేష్
(మంగళగిరి)



వంగలపూడి అనిత
(పాయకరావుపేట)



నక్కా ఆనంద్‌బాబు
(వేమూరు)



చింతకాయల అయ్యాన్నపాత్రుడు
(నర్సీపట్నం)



నందమూరి బాలకృష్ణ
(హిందూపురం)



మిరియాల శిరీష
(రంపసోడవరం)



రఘురామకృష్ణరాజు
(ఉండి)



కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి
(డోన్)



వాసంశెట్టి సుభాష్
(రామచంద్రాపురం)



టీజీ భరత్
(కర్నూల్)



మొహ్మద్ నజీర్
(గుంటూరు తూర్పు)



గురజాల జగన్మోహన్
(చిత్తూరు)



బూర్ల రామాంజనేయులు
(పత్తిపాడు)



బండారు శ్రావణిశ్రీ
(శింగనమల)

# జగన్ అరాచకాలపై జనంలో చైతన్యం నింపండి





- రాబోయే ఎన్నికల్లో ప్రజలు గెలవాలి-రాష్ట్రం నిలబడాలి
- దోపిడీ, విధ్వంస పాలనపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాలి
- 'బాబును మళ్లీ రప్పిద్దాం' కార్యక్రమంలో చంద్రబాబు పిలుపు
- ప్రభావవంతులతో చంద్రబాబు సమావేశం

మంగళగిరి, చైతన్యరథం: ఎన్నికల సమరానికి ఇక కేవలం 20రోజులు మాత్రమే ఉంది... ఈ ఇరవై రోజులు పార్టీ గెలుపు కోసం అవిశ్రాంతంగా శ్రమించాల్సిన అవసరం ఉందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. 'బాబును మళ్లీ రప్పిద్దాం' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ప్రభావవంతులతో టీడీపీ కేంద్ర కార్యాలయంలో అధినేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... అయిదేళ్ల జగన్ అరాచక పాలనపై పెద్దఎత్తున ప్రజలను చైతన్యం చేయాలి. జనసమూహాలు అధికంగా ఉండే మార్కెట్ సెంటర్లు, బస్టాండ్లు, సినిమాహాళ్లు తదితర ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు జగన్ విధ్వంస పాలన గురించి వివరించాలి. దేశంలోనే అతి పెద్ద దోపిడీదారుడైన జగన్‌ను పోల్చాలంటే మరో కొత్తపదాన్ని కనిపెట్టాలి. రాబోయే ఎన్నికల్లో ప్రజలు గెలవాలి-రాష్ట్రంనిలబడాలి.రాష్ట్రాన్ని వైసీపీ రహిత రాష్ట్రంగా మార్చాలి. జగన్‌రెడ్డి బటన్ నొక్కానని డబ్బా కొట్టుకుంటున్నాడు.బటన్ నొక్కడానికి జగనే అవసరం లేదు.అయిదేళ్లుగా ప్రజలపై పన్నులు, ఛార్జీల బాదుడును నిర్విరామంగా కొనసాగించారు. విధ్వంసానికి మారుపేరే జగన్. పోలవరం, అమరావతి విధ్వంసం చేశాడు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను దెబ్బతీశాడు. వీటన్నింటిపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సి ఉంది.

### ఎర్రచందనం స్మగ్లర్లకు జగన్ టిక్కెట్లు

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పంచభూతాలను కూడా వదల్లేదు. జగన్‌రెడ్డి ఇసుక మాఫియా కారణంగా రాష్ట్రంలో భూగర్భ జలాలు అడుగంటిపోయే పరిస్థితి నెలకొంది. ఇష్టారాజ్యంగా ఇసుక తోడేయడంతో నదులకు ఇరువైపుల ఉండే పంటపొలాలు నాశనం అవుతాయి. తెలుగుదేశం ప్రభుత్వంలో నదులు మనుగడ కోసం చెక్ డ్యాంలు నిర్మిస్తే... నేడు విధ్వంసం చేస్తున్నారు. ఖనిజ సంపదను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. మంగంపేటలోని బైరటీస్ గనులను మొత్తం ఊడ్చేశారు. ప్రపంచంలోనే నెల్లూరు ప్రాంతంలో అరుదుగా లభించే సిలికాను ఇష్టారాజ్యంగా తవ్వేశారు. సిలికా శాండ్‌ను చైనాకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రెడ్ సాండిల్ స్మగ్లర్లకు జగన్ టికెట్లు ఇస్తున్నాడు. చిత్తూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిపై 11 ఎర్రచందనం కేసులు ఉన్నాయని ఆయనే తన అఫిడవిట్ లో రాసుకున్నారు. ఎర్ర గంగిరెడ్డి, పెద్దిరెడ్డిలు ఈ కోవకు చెందినవారే. రూ.10 వేల కోట్ల విలువైన లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను రూ.500 కోట్లకే జగన్ రెడ్డి తన మేనమామ కొడుక్కి కట్టబెట్టాలని చూశాడు. పర్యావరణ పరిరక్షణ కోసం తెలుగుదేశం హయాంలో నాటిన చెట్లను నేడు జగన్ రెడ్డి ముఠా నరికి సొమ్ము చేసుకున్నారు. మద్యనిషేధం చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి ఒకప్పుడు రూ.60 లు ఉన్న క్వాటర్ బాటిల్ ను నేడు రూ.200 చేసి పేదల రక్తాన్ని తాగుతున్నాడు. నాసిరకం మద్యం పోసం 30 వేల మంది ప్రాణాలు బలిగొన్నాడు. 30 లక్షల మంది ఆరోగ్యాలను నాశనం చేశాడు.




### రైతులు, కూలీలను నట్టేటముంచారు

జగన్ పాలనలో రైతులు, రైతు కూలీలను నట్టేట ముంచాడు. తెలుగుదేశ ప్రభుత్వ హయంలో 'జీరో బడ్జెట్-నేచురల్ ఫామింగ్'తో తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన తిండి గింజలు పండిచేలా రైతులను ప్రోత్సహించాం. కరువు సీమగా పేరొందిన రాయల సీమలో డ్రిప్ ఇర్రిగేషన్ ద్వారా సిరులు పండించేలా చేసి రైతులకు అండగా నిలబడ్డాం. రైతులకు ఆదాయం పెంచాలని ఎన్టీఆర్ కాలం నుంచి వాణిజ్య పంటలను ప్రోత్సహించాం. ఎన్టీఆర్ మలేషియా నుంచి ఫామాయిల్ తీసుకొచ్చి రాష్ట్రంలో నాటించారు. నేడు ఫామాయిల్ ఉత్పత్తిలో దేశంలోనే రాష్ట్రం నెంబర్-1. నదుల అనుసంధానం చేసేందుకు ప్రాధాన్యతనిచ్చాం. పట్టిసీమను పూర్తిచేసి 13 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాం. తెలుగుదేశం ప్రభుత్వం కృషితో నాడు రాష్ట్రం 14 శాతం వృద్ధి సాధించింది. కానీ, జగన్ నేడు రైతు భరోసా కేంద్రాలంటూ రైతు దగా కేంద్రాలుగా మార్చేశాడు. నేడు రాష్ట్రంలో దేశం మొత్తమ్మీద అత్యధిక నిరుద్యోగం నెలకొంది. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదు. పోలీస్ రిక్రూట్‌మెంట్ లేదు. రాష్ట్రంలో యువత భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. గంజాయి, డ్రగ్స్ తో యువత భవితను నాశనం చేశారు. ఐదేళ్ల జగన్ అరాచకాలపై మీరంతా గొంతువిప్పాలి. రాష్ట్రంలో జగన్ విధ్వంసం, సమస్యలపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాలి. ప్రతీ ఒక్కరినీ ఆలోచింపచేయాలి. వైకాపా ప్రభుత్వం వల్ల ఒకతరం నష్టపోయిందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో తెదేపా నేత నాదెండ్ల బ్రహ్మంకు తీవ్రగాయాలు

అద్దంకి: బాపట్ల జిల్లా అద్దంకి-రేణింగివరం మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తెదేపా నేత నాదెండ్ల బ్రహ్మం చౌదరికి తీవ్ర గాయాలయ్యాయి. మరో నలుగురికి గాయాలయ్యాయి. శనివారం రాత్రి ఇటుక లోడుతో రోడ్డుపై నిలిపి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని బ్రహ్మంచౌదరి ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టింది. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన బ్రహ్మంను ఒంగోలు కిమ్స్‌లో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం ఆయన్ను హైదరాబాద్‌కు తరలించారు. ఒంగోలు కిమ్స్‌లో చికిత్స పొందుతున్న బ్రహ్మంను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. నాదెండ్ల బ్రహ్మం రోడ్డు ప్రమాదంలో గాయపడటంపై దేవినేని ఉమా విచారం వ్యక్తం చేశారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న ఆయన త్వరగా కోలు కోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వైద్యులతో మాట్లాడిన దేవినేని ఉమా... అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. బ్రహ్మంకు టీడీపీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



### నాదెండ్ల బ్రహ్మం త్వరగా కోలుకోవాలి: నారా లోకేష్

అమరావతి, చైతన్యరథం: దర్శి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నాదెండ్ల బ్రహ్మం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న బ్రహ్మం త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. వైద్యులతో మాట్లాడి అవసరమైన చికిత్సలు అందించాలని కోరారు. బ్రహ్మంకి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉండి ఆదుకుంటుందని హామీనిచ్చారు.

చైతన్యరథం

# ఉత్తరాంధ్ర వినాశకారి జగన్‌రెడ్డికి విశాఖలో అడుగుపెట్టే అర్హత లేదు

- లాభాల్లో ఉన్న గంగవరం పోర్టును కమీషన్ల కోసం తెగనమ్మిన ఘనుడు జగన్‌రెడ్డి
- నేడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అంపశయ్యపైకి నెట్టి... విద్యుత్ బిల్లుల కోసం వేధిస్తున్న వంచకుడు
- రుషి కొండకు గుండు కొట్టి విశాఖను గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చాడు
- సిద్ధం పేరుతో ఏ ముఖం పెట్టుకుని విశాఖలో అడుగుపెడతారు
- సైకో మోసాలను తిప్పికొట్టి ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్



అమరావతి, చైతన్యరథం: ఉత్తరాంధ్ర వినాశకారి జగన్‌రెడ్డికి విశాఖలో అడుగుపెట్టే అర్హత లేదని తెలుగు దేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. లాభాల్లో ఉన్న గంగవరం పోర్టును కమీషన్ల కోసం తెగనమ్మిన ఘనుడు, నేడు విశాఖ పోర్టును అంపశయ్యపైకి నెట్టి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను విద్యుత్ బిల్లుల కోసం వేధిస్తున్న వంచకుడు జగన్ రెడ్డి అని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ కు విశాఖను అడ్డాగా మార్చి, రాజధాని పేరుతో రుషి కొండకు గుండు కొట్టి ప్యాలెస్‌ను కట్టుకుని ప్రజలను మోసగించిన జగన్ను ఉత్తరాంధ్ర ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 90 శాతం పడిపోయిన ఉత్పత్తి

జగన్‌రెడ్డి గంగవరం పోర్టును తెగనమ్మాక పోర్టులో విశాఖ స్టీల్‌కు కోకింగ్ కోల్ దిగుమతికి కోసం ఉన్న ప్రత్యేక బెర్త్ మాయం అయ్యింది. 100ఎకరాల స్టాక్ యార్డ్ మాయం అయ్యింది. గంగవరం పోర్టును డీవీఎస్ రాజు నడుపుతున్న సమయంలో విశాఖ స్టీల్‌కు హ్యాండిలింగ్ ఛార్జ్ టన్నుకు రూ.270ఉంటే.. జగన్‌రెడ్డి పోర్టును అమ్మాక అధికా కాస్త రూ.350కి పెరిగింది. గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను జగన్‌రెడ్డి సర్కార్ పట్టించుకోక పోవడంతో పోర్టు స్తంభించింది. గంగవరం పోర్టు స్తంభించడంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా నిలిచిపోయింది. దీంతో 90శాతానికి పైగా స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి పడిపోయింది. నేడు గంగవరం పోర్టు మూసివేతకు, విశాఖ స్టీల్‌ప్లాంట్ ఐసీయూలో చేరడానికి కారకుడు జగన్‌రెడ్డే. కోడి గుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు బాధ్యత లేదా?.. పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం దేనికి చేయడం లేదు. జగన్‌రెడ్డి తుగ్లక్ చర్యలతో విశాఖ ఉక్కు పరిశ్రమలో ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. గతంలో ప్రతి రోజు 14 వేల నుండి 15వేల టన్నుల స్టీల్ ఉత్పాదన జరుగుతూ ఉండేది. ఇవాళ అది కాస్త 4వేల టన్నులకు పడిపోయింది. అది కూడా 50% కెపాసిటీతోనే నడుస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడవాలి. కాని నేడు ఒక్కటికి పడిపోయింది. నేడు గంగవరం పోర్టు స్తంభించడంతో విదేశాల నుండి దిగుమతి కావాల్సిన కోకింగ్ కోల్ ఆగిపోయింది. కనీసం విశాఖ ఉక్కు పరిశ్రమలో ఎప్పుడూ లక్ష టన్నుల కోకింక్ కోల్ నిల్వ ఉండేది. ఇవాళ కేవలం 4టన్నుల కోకింగ్ కోల్ మాత్రమే ఉంది. జగన్‌రెడ్డి తుగ్లక్ చర్యల వలన విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎప్పుడైనా ఆగిపోయే పరిస్థితికి వచ్చిందని పట్టాభి మండిపడ్డారు.

### కమీషన్ల కోసం అదానికి పోర్టును కట్టబెట్టిన జగన్‌రెడ్డి

రాష్ట్రానికి ఏం చేశాడని జగన్ కు ప్రజలు జేజేలు కొడతారు. జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రకు చేసిన వినాశనానికి ప్రత్యక్ష రూపం గంగవరం పోర్టు. అవసరం లేకున్నా లాభాలల్లో ఉన్న పోర్టును తెగనమ్మాడు. గంగవరం పోర్టు అమ్మకంపై ప్రతిపక్షాలు, ప్రజలు నిలదీసినా అదానికి కట్టబెట్టి జగన్‌రెడ్డి కమీషన్లు దండుకున్నాడు. గంగవరం పోర్టు ఏర్పాటు చేసేందుకు ఏ గ్రామాల్లో అయితే భూములు తీసుకున్నారో గంగవరం పోర్టులో అక్కడి ప్రజలకు ఉద్యోగాలు కల్పించారు. వారు వేతనాల పెంపుపై ఆందోళన చేస్తున్నారు. వాళ్లు గొంతెమ్మ కోర్కెలు ఏమి కోరడంలేదు. ఇవాళ పెరిగిన కనీస వేతనాలను అడుగుతున్నారు. హెల్త్ ఇన్సూరెన్స్‌లను అడుగుతున్నారు. న్యాయబద్ధమైన కోర్కెలు కోరుతున్నారు. నిరసనలు చేస్తున్నా యజమాన్యం జరుపుతున్న చర్చలు సఫలీకృతం కావడంలేదు. జిల్లా కలెక్టర్ మాట్లాడినా అది కూడా అమలు కావడంలేదు. జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తికి గంగవరం పోర్టు నేడు పూర్తిగా స్తంభించి పోయింది.

### ఆదుకోకుండా కరెంట్ బిల్లులు కట్టాలని వేధింపులు

కార్మికుల న్యాయబద్ధమైన కోర్కెలు పట్టించుకోకుండా.. పోర్టును తెగనమ్మి దాని ప్రభావం విశాఖ స్టీల్ ప్లాంట్‌పై పడుతుంటే నేడు సిద్ధం అని జగన్‌రెడ్డి వస్తున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఈ రకంగా దిగ జారడానికి కారణం మీరు కాదా? కరెంట్ బిల్లు కట్టలేదని వైజాగ్ స్టీల్ పీకల మీద కూర్చున్నారు. ఫీజులు పీకేస్తామని బెదిరిస్తున్నారు.. స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవాల్సింది పోయి బిల్లులు కట్టలేదని జగన్‌రెడ్డి సర్కార్ విద్యుత్ అధికారులను పంపి ఫీజులు పీకమని చెప్పడం సిగ్గుచేటు.

### నాశనం చేయడానికే జగన్ సిద్ధం

కమిషన్ల కక్కుర్తికి జగన్‌రెడ్డి ఏది చూసినా అమ్మేయడమే. గతంలో స్టీల్‌ప్లాంట్ వద్ద ఉన్నవేల ఎకరాలను అమ్మేయమన్నాడు. ఇవాళ దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పిన తరువాతే విశాఖలో అడుగుపెట్టాలి. గంగవరం పోర్టును దేనికి తెగనమ్మారు.? గంగవరం పోర్టులో పరస్థితులు ఈ రకంగా దిగజారిపోవడానికి కారకులు మీరు కాదా? గంగవరం పోర్టు మీరు అమ్మకుండా ఉండి ఉంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఇన్ని కష్టాలు వచ్చి ఉండేవా? ఇవాళ వీటి అన్నింటికి కారకులు మీరు కాదా జగన్‌రెడ్డి.

విశాఖ ఉక్కు విలవిలలాడు తోంది దీనికి ఏమి సమాధానం చెబుతారు? ప్రొడక్షన్ పడిపోవడంతో 20వ తేదీ వచ్చినా సిబ్బందికి జీతాలు ఇవ్వలేదు. 50 శాతం మాత్రమే జీతాలు ఇచ్చారు. ముఖ్యమంత్రిగా మీరు చొరవ తీసుకుని గంగవరం పోర్టులో సమస్యను పరిష్కరిస్తే ఇవాళ స్టీల్ ప్లాంట్‌కు ఇటువంటి సమస్య ఉత్పన్నం అవుతుందా? ఆ పని ఎందుకు చేయలేక పోయారు? ఇటువంటి పనులు చేసి మళ్లీ సిద్ధం అంటున్నారు. నాశనం చేయడానికే మీరు సిద్ధంగా ఉంటారు. పరిశ్రమలను మూతవేయడానికే సిద్ధంగా ఉంటారు. కార్మికుల పొట్ట గొట్టడానికి మీరు సిద్ధంగా ఉంటారు. ఎప్పుడైనా మంచి చేశారా మీరు.

### హుధుద్ తుపాన్‌లో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకున్న చంద్రబాబు

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించిన రాష్ట్రం ఇది. హుధూద్ తుఫాన్‌తో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు తీవ్ర నష్టం జరిగి పవర్ ఆగిపోతే వారంలో విద్యుత్‌ను పునరుద్ధరించి స్టీల్‌ప్లాంట్‌కు అందించిన ఘనత చంద్రబాబుది. చంద్రబాబు కృషితోనే గంగవరం పోర్టు నుండి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన కోకింగ్ కోల్ దిగుమతి నేరుగా చేరుతుంది. గతంలో విశాఖ పోర్టు నుండి కోకింగ్ కోల్ విశాఖస్టీల్ ప్లాంట్‌కు చేరాలంటే అధిక రవాణా ఛార్జీల భారం ఉండేది. చంద్రబాబు విజన్‌తో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేసి నేరుగా బొగ్గు తరలింపుకు పూనుకున్నారు. దీంతో అధిక ఛార్జీల భారం పూర్తిగా తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మేలు జరిగింది" అని పట్టాభి గుర్తు చేశారు.

## ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకోవాలి

### తగు చర్యల కోసం ఈసీకి తెదేపా నేత వర్ల రామయ్య లేఖ

అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులు నిర్వర్తించబోతున్నారని, వారందరూ తప్పనిసరిగా తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాశారు. పోస్టల్ బ్యాలెట్లపై పీఓ, ఏపీఓలకు ట్రైనింగ్ ఇచ్చిన మాదిరి ఓపీఓ (అదర్ పోలింగ్ ఆఫీసర్స్) లకు శిక్షణ ఇవ్వాలని కోరారు. పోలీసులు, డ్రైవర్లు, కండక్టర్స్, క్లీనింగ్ పర్సనల్స్ లాంటి ఓపీఓలకు శిక్షణ ఇవ్వకపోతే వారు పోస్టల్ బ్యాలెట్‌ను సరిగా వినియోగించుకోలేరన్నారు.

2019 సాధారణ ఎన్నికల లెక్కల ప్రకారం దాదాపు 56,545 పోస్టల్ బ్యాలెట్ ఓట్లను తిరస్కరించారని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ఎలా నింపాలో తెలియకే ఇంత పెద్ద మొత్తంలో ఓట్లు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. ఎన్నికల నియోజకవర్గానికి దాదాపు 50 బస్సులు, 50 జీపులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నాయని, రాష్ట్రం మొత్తం దాదాపు 18,000 వాహనాలు ఎన్నికల విధుల్లో నిర్వహించబోతున్నాయన్నారు. ఎన్నికల విధులు నిర్వహించబోతున్న డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు, ఐటీ ఉద్యోగులను ముందుగా గుర్తించి వారికి ఫామ్-12 తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపీఓలు ఫామ్-12 ను ఎవరికి సమర్పించాలనే దానిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఓపీఓ ఓటర్‌గా ఉన్న ప్రాంతంలోని ఆర్‌ఓకు సమర్పించాలా? లేక ఓపీఓ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్‌ఓకు ఇవ్వాలా? అనేది పెద్ద సంశయమన్నారు. ఫామ్-12 సమర్పించే ప్రతీ ఓపీఓకు తప్పనిసరిగా ధృవీకరణ పత్రం ఇచ్చేలా చర్యలుఓటర్ల తాకిడి ఎక్కువగా ఉండే పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో అదనపు గెజిటెడ్ ఆఫీసర్లను నియమించాలని వర్ల రామయ్య కోరారు.



విధుల్లోని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై సమగ్ర శిక్షణ ఇచ్చి ఓట్ల తిరస్కరణలు తగ్గించాలని కోరారు.

## గులకరాయి కేసులో ఇరికించేందుకు పోలీసులు ఒత్తిడి తెచ్చారు

**- దుర్గారావు**

అమరావతి, చైతన్యరథం: సిఎంపై పడిన గులకరాయి కేసులో తనను ఇరికించాలని పోలీసులు చాలా ఒత్తిడి తెచ్చారని పోలీసుల అదుపులో నుండి విడుదలైన దుర్గా రావు తెలిపారు. తానే గులకరాయితో దాడి చేయించినట్లు అంగీకరించాలని, టీడీపీ నాయకులే ఇదంతా చేయించి నట్లు చెప్పాలని తనపై పోలీసులు ఎంతో ఒత్తిడి తీసు కొచ్చారని, తనను మానసికంగా వేధించారని చెప్పారు. నువ్వు టీడీపీలో తిరుగుతున్నావు కదా.. బొండా ఉమానే నీ చేత చేయిందారా అని ఒప్పించేందుకు పోలీసులు ప్రయత్నించారని, తాను మాత్రం స్థిరంగా తానే చేయకపోతే.. ఉమా తన చేత ఎలా చేయించారని గట్టిగా చెప్పానని అన్నారు. ఈ కేసుతో తనకు సంబంధం లేదని నిర్ధారించు కున్న పోలీసులు తనను వదలేసినట్లు దుర్గారావు చెప్పారు. తన కొడుకు సిఎం జగన్‌పై రాయి వేయలేదని, అతన్ని బెదిరించి పోలీసులు అంగీకరింప చేశారని సతీష్ తండ్రి దుర్గారావు చెప్పారు. తుపాకీ పెట్టి తనను బెదిరంచారని, అంగీకరించకుంటే కాల్చేస్తామని పోలీసులు బెదిరించారని, అందుకే అంగీకరించానని ఏడుస్తూ తన కొడుకు సతీష్ తమకు చెప్పినట్లు దుర్గారావు చెప్పారు. కాగా దుర్గారావు తరపు న్యాయవాది సలీం మాట్లాడుతూ ఏ2గా బొండా ఉమాను ఇరికించా ఏ3గా దుర్గారావును పెట్టాలని పోలీసు లు ప్లాన్ చేశారని, అందుకే రిమాండ్ రిపోర్ట్‌లో ఏ2 పేరు ను ప్రస్తావించలేదని చెప్పారు. దుర్గారావును విడిపించేం దుకు హైకోర్ట్‌లో హేబిఎస్‌కార్పస్ రిట్ వేయడానికి కూడా రెడీ అయిపోయాని, దీంతో పోలీసులు అతన్ని వదిలేశారని న్యాయవాది సలీం చెప్పారు.

## సచివాలయంలో మద్యం బాటిళ్లా!?

కావలి, చైతన్యరథం: క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటైన గ్రామ, వార్డు సచివాలయాలు అక్రమాలకు నిలయంగా మారాయి. ఇన్నాళ్లు అధికార వైకాపాకు జాగీరుగా ఉన్న ఈ సచివాలయ వ్యవస్థ నేడు ఎన్నికల నియమావళిని సైతం కాలదన్ని మద్యం నిల్వ చేసే స్థావరాలుగా మారుతున్నాయి. ఆదివారం నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో ఈ వ్యవహారంపై దుమారం రేగింది. పురపాలక సంఘ పరిధిలోని బుదంగుంట వార్డు సచివాలయంలో 48 మద్యం సీసాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి మెంతెం శ్రీనివాసులురెడ్డి పట్టుకున్నారు. అదే ప్రాంగణంలోని మరో గదిలో నిల్వ చేసిన ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కావలి గ్రామీణ సిఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పురపాలక కమిషనర్ శ్రావణ్ కుమార్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.



# ముస్లింలను భయపెడుతున్న వైసీపీ

- జనసేన కార్యకర్త సలాంపై వైసీపీ మూకల అమానుష దాడి
- సీఏఏకి,ఎన్ఆర్సీకి విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి మద్దతు తెలపలేదా?
- మైనార్టీలపై జరుగుతున్న దాడులపై ఒక్కరోజూ స్పందించని సీఎం
- టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్

అమరావతి, చైతన్యరథం: శనివారం నంద్యాల పార్లమెంట్ పాణ్యం నియోజకవర్గం తడకనపల్లి గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన కార్యకర్త సలాం అనే యువకుడిపై వైసీపీ రౌడీ మూకలు అమానుషంగా దాడి చేశారని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఓర్చుకోలేకనే వైసీపీ దుర్మార్గులు సలాంపై దాడి చేశారని టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ " వైసీపీ రాక్షస పాలనలో మైనార్టీలపై అనేక చోట్ల దాడులు జరిగాయి. రాష్ట్రంలో ఈ ప్రభుత్వ పాలనలో మైనార్టీల రక్షణ శూన్యం. తడకనవల్లి గ్రామస్థులు చంద్రన్నకు జై కొడుతుండడంతో కడుపు మంటతో సలాంపై దాడి చేశారు. బాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారు. బీజేపీతో పొత్తును తెరపైకి తెచ్చి రాష్ట్రంలో ముస్లింలను భయపెట్టాలని చూస్తున్నారు. 2019-24 వరకు వైసీపీ తెరవెనుక బీజేపీతో అంటకాగిన మాట వాస్తవాం కాదా అని జగన్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నా. సీఏఏ, ఎన్ఆర్సీ నల్లచట్టాలకు రాజ్యసభలో వైసీపీ మద్దతిచ్చారా లేదా? కేంద్రంలో నల్లచట్టాలకు మద్దతిచ్చి ప్రస్తుతం సీఏఏని వ్యతిరేకిస్తున్నామని బజాయిస్తున్నారు. రాష్ట్రంలో మైనార్టీలు అమాయకులనుకున్నారా.. మైనార్టీలను చిన్నచూపుచూస్తారా? విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డి సీఏఏకి, ఎన్ ఆర్సీకి మద్దతు పలుకుతున్నామని బహిరంగంగా హామీ ఇచ్చిన మాట వాస్తావం కాదా? మీరు మద్దతు పలికితేనే నల్లచట్టం సీఏఏ బిల్లు పాసైందని రాష్ట్ర ప్రజలకు తెలుసు. మీ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. ఏం అభివృద్ధి, సంక్షేమం చేశారో చెప్పకుండా మరోసారి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే మీ తాట తీసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారు. మీ అరాచకాలకు తట్టుకోలేక రాష్ట్రంలో ఎంతమంది మైనార్టీలు ఆత్మహత్యలు చేసుకున్నారో తెలుసా మీకు? మిస్బా ఎందుకు ఆత్మహత్య చేసుకుంది? వైసీపీ నాయకుడి కూతురికి సెకండ్ ర్యాంక్ వస్తోంది.. మిస్బాకు మొదటి ర్యాంక్ వస్తుందన్న ఉద్దేశంతోనే వైసీపీ నాయకుడు కరెస్పాండెంట్ పై ఒత్తిడి తెచ్చి మిస్బాకు టీసీ ఇవ్వడంతో ఆత్మహత్య చేసుకుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనేగండ్ల మండలంలంలో హాజీరాణి అనే ముస్లిం మహిళను మానభంగం చేసి చంపారు. ఇన్ని దారుణాలు చేసిన మీరు బీజేపీ పేరు చెప్పి ముస్లింలను భయపెట్టాలని చూస్తే ముస్లింలు ఎవరూ అమాయకులు కాదు. అబ్దుల్ సలాంపై దొంగతనం



నింద మోపి ఆయన కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకునేందుకు వైసీపీ నాయకులు కారణమయ్యారు. నరసరావుపేటలో 72 సంవత్సరాల వయస్సు ఉన్న షేక్ ఇబ్రహీంను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆయన అనుచరులు కిరాతకంగా హత్య చేసి చంపారు. మసీద్ స్థలాన్ని కాపాడేందుకు కోర్టులో స్టే తెచ్చారనే ఇబ్రహీంను చంపారు. పిడుగురాళ్లలో అల్లా అని వేడుకుంటున్నా.. సైదాపై కనికరం లేకుండా రాళ్లు, కర్రలతో దాడి చేశారు. కళ్యాణదుర్గంలో దూదేకుల మహిళపై రేప్ చేశారు. ఇన్ని దారుణమైన ఘటనలపై ఒక్కరోజు అన్న సీఎం జగన్ స్పందించిన పాపాన పోలేదు. ఒక్క ఘటనపై ఇప్పటివరకు కనీస చర్యలు తీసుకోలేదు. 2014లో బీజేపీతో పొత్తు ఉన్నప్పటికీ దేశంలో మొట్టమొదటి సారిగా ఇమాంలకు రూ.5 వేలు, మౌజన్లకు రూ.3 వేలు జీతాలు ఇచ్చిన ఘనత నారా చంద్రబాబుకే దక్కుతుంది. రంజాన్ తోఫా, దుఖాన్-మకాన్, మసీద్ మరమ్మతులకు నిధులు, మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య కింద రూ.15 లక్షలు కేటాయింపు వంటి కార్యక్రమాలు బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడే చంద్రబాబు ప్రవేశపెట్టారని వైసీపీ నాయకులు గ్రహించాలి. 120 ఎకరాలు ఉర్దూ యూనివర్సిటీకి స్థలం కేటాయించి అరవై శాతం పూర్తి చేసిన ఘనత చంద్రబాబుది. కడపలో రూ.25 కోట్లతో హాస్ హౌస్ నిర్మిస్తే దాన్ని కోవిడ్ సెంటర్ కింద మార్చి వైసీపీ ప్రభుత్వం మైనార్టీలతో చెలగాటం ఆడింది. రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే కేవలం బీజేపీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారు. బీజేపీతో పొత్తును మైనార్టీలు అర్థం చేసుకున్నారు. రాష్ట్రంలో ముస్లింలపై దాడులు, అరాచకాలు వైసీపీ నాయకులకు కనిపించలేదా? టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తుపై అసత్య ప్రచారాలు చూస్తుంటే వైసీపీకి మైనార్టీల మీద ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమౌతోంది. బీజేపీతో పొత్తులో ఏనాడు మైనార్టీలకు అన్యాయం జరగలేదని విద్యార్థులు, మేధావులు, ప్రజలు అర్థం చేసుకోవాలి. కరెంటు బిల్లులు తొమ్మిది సార్లు పెంచి, పన్నుల బాదుడు, గ్యాస్ , ఆర్టీసీ చార్జీలతో ప్రజలపై భారం మోపి ప్రజలను దోచుకుంది వైసీపీ ప్రభుత్వం. రెవెన్యూ శాఖలో ఎన్నిసార్లు రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచారో సబ్ రిజిస్ట్రర్లు కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది. కొంతమంది మూరు?లు మేధావుల ముసుగులో జగన్ మళ్లీ వస్తున్నాడని అసత్య ప్రచారం చేస్తున్నారు. మీ అసత్య ప్రచారాలను, అరాచకాలను ఎండగట్టేందుకు మైనార్టీలు, రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారు" అని మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు.

## ఆస్తిలో వాటా చెల్లి హక్కు.. అన్న బాధ్యత: షర్మిల



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న అప్పులపై స్పష్టత ఇస్తున్నా అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నిజానికి చెల్లికి ఏ అన్న అయినా ఆస్తిలో వాటా ఇవ్వాలి. ఆస్తిలో వాటా తీసుకోవడం ఆడబిడ్డగా నా హక్కు. ఆడబిడ్డకు ఇవ్వాల్సిన బాధ్యత అన్నకు ఉంది. తల్లి తర్వాత తల్లి స్థానంలో నిలబడేది మేనమామే కనుక, మేనమామగానూ అన్నకు ఆ బాధ్యత ఉంటుంది. కాని -కొందరు చెల్లికివ్వాల్సిన వాటాను కూడా తమదిగా భావిస్తారు. ఇవ్వాల్సిన వాటాలో పిసరంత ఇచ్చి కూడా.. తామేదో చెల్లెళ్లకు కానుకగా ఇస్తున్నామని బిల్డప్ ఇస్తారు. చెల్లెళ్లకు కొసరు ఇచ్చి అది కూడా అప్పు ఇచ్చినట్లు చూపిస్తారు. ఇది వాస్తవం. మా కుటుంబం మొత్తానికి తెలుసు, దేవుడికీ తెలుసు' అని షర్మిల పరోక్షంగా జగన్ వైఖరిని ఎత్తిపొడిచారు. బాబాయి వివేకా అంశాన్ని ప్రస్తావిస్తూ 'హంతకుడు అవినాష్ అని సీబీఐ చెబుతోంది. వైఎస్సార్, వైఎస్ వివేకాల ఆడబిడ్డలుగా న్యాయం కోసం సునీత, నేను పోరాడుతున్నాం. మా పోరాటం ఆస్తుల కోసం కాదు.. న్యాయం కోసం. రేపన్న రోజున మాకు, మా పిల్లలకు ఏమవుతుందో తెలియదు. మొండిగా న్యాయం కోసం పోరాటం చేస్తున్నాం అని వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.



## మైలవరం టీడీపీలో జోష్

అమరావతి (చైతన్యరథం): మైలవరం టీడీపీలో జోష్ కనిపిస్తోంది. గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ కలిశారు. దేవినేని ఉమ, వసంత కృష్ణపసాద్ కలయికతో ఫుల్‌జోష్‌లో మైలవరం టీడీపీ క్యాడర్ కనిపిస్తోంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమ మాట్లాడుతూ -నేను, వసంత రాజకీయ పోరాటాలు చేశాం. ఇద్దరం మైలవరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం. దుర్మార్గపు పాలన అంతం చేసేందుకు అందరం కలవాలి. జగన్‌ను మట్టి కరిపించడమే మన ధ్యేయం అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అభ్యర్థి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తప్పకుండా అందరినీ కలుపుకుని వెళ్తా. చిన్నచిన్న పొరబాట్లు ఉంటే సర్దుకుపోదాం. అందరం కలిసి కూటమిని అధికారంలోకి తీసుకొద్దాం. మైలవరంలో టీడీపీ జెండా ఎగరేద్దాం అని పిలుపునిచ్చారు. పార్టీ విజయానికి ఇద్దరు డైనమిక్ లీడర్లు నడుంగట్టడంతో -మైలవరంలో అప్పుడే విజయానందం కనిపిస్తోంది.

## డ్వాక్రాలను బెదిరిస్తున్నారు.. వైసీపీపై ఈసీకి టీడీపీ ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): సీఎం జగన్ నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభలకు రావాలంటూ పాలకపక్ష నేతలు డ్వాక్రా మహిళలపై మానసిక వత్తిడితెస్తూ బెదిరింపులకు దిగుతున్నారంటూ ఈసీకి టీడీపీ మహిళా నేతలు ఫిర్యాదు చేశారు. తెలుగు నాడు డ్వాక్రా సాధికార సమితి అధ్యక్షురాలు ఆచంట సునీత నేతృత్వంలో ఈమేరకు ఈసీకి ఫిర్యాదు చేశారు. వైసీపీ సభలకు హాజరుకాకపోతే రుణాలు ఇవ్వ బోమని, పథకాలు నిలిపేస్తామని హెచ్చరిస్తున్నారని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధం సభల వద్ద డ్వాక్రా మహిళల హాజరు తీసుకుంటున్నారు, వైసీపీ దురాగతాలపై ఈసీ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఈసీకి సునీత డిమాండ్ చేశారు.

## నేడు వైసీపీ కీలక భేటీ

అమరావతి (చైతన్యరథం) వైసీపీ మ్యానిఫెస్టో ఫైనల్ డ్రాఫ్ట్‌పై ఆ పార్టీ పూర్తిస్థాయి కసరత్తు చేస్తోంది. డ్రాఫ్ట్ ఫైనల్ షేప్‌కు రావడంతో నేడు ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన వైసీపీ కీలక సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ సమావేశంలోనే మ్యానిఫెస్టో డ్రాఫ్ట్‌ను సమీక్షించి జగన్ ఫైనల్ చేసే అవకాశం లేకపోలేదు. 25న జగన్ నామినేషన్ వేయనున్న నేపథ్యంలో, 26 లేదా 27న మేనిఫెస్టో విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే కూటమి తరఫున తెలుగుదేశం, జనసేనలు 'సూపర్' మ్యానిఫెస్టోను విడుదల చేసి దూసుకుపోయిన తరుణంలో.. వైసీపీ మ్యానిఫెస్టో విడుదలకు ఆ పార్టీ నేతలు కిందామీదా పడుతున్నట్లు సమాచారం.

## పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుకు గడువు పెంచండి: సత్యకుమార్



అమరావతి (చైతన్యరథం): ఏపీలో ఎన్నికల కర్తవ్య నిర్వహణ బాధ్యతల్లో 6 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని, వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటరు దరఖాస్తుకు విధించిన గడువు పెంచాలని బిజెపి నేత సత్యకుమార్ ఈసీకి లేఖ రాశారు. ఉద్యోగులు వారి ఓటును వినియోగించు కోవడానికి కొన్ని నిబధనలు పెట్టారని అంటూ, పోస్టల్ బ్యాలెట్ ఓటరు దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ 22గా నిర్ణయించారని అన్నారు. అయితే సమయాభావంతో దరఖాస్తులు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఓటర్లు తమ ఓటును దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా.. దరఖాస్తులు స్వీకరించడానికి ఏప్రిల్ 30వరకు గడువు పొడిగించాలని సత్యకుమార్ ఆ లేఖలో ఈసీకి విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# నివురుగప్పిన నిప్పు!

[illegible]

# ఏదీ.. నిష్పాక్షికత!?

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

## మాటకు మాట



**ఉత్తరాంధ్రకు సీఎం జగన్ చేసిన అభివృద్ధితో ఆ ప్రాంత ప్రజలు రుణపడి ఉన్నారు: వరుదు కల్యాణి**



[illegible]

# ఎన్టీఆర్ నడయాడిన నేలపై తెలుగుదేశాన్ని గెలిపిస్తా

**- చంద్రబాబు చేతుల మీదుగా బీఫాం అందుకున్న వర్ల కుమార్ రాజా**



పామర్రు (చైతన్యరథం): పామర్రు గడ్డపై పసుపు జెండాను ఎగరేసి, తెలుగుదేశం సత్తాను చాటి చెబుతానని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఉండవల్లిలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇంటి వద్ద ఆయన చేతుల మీదుగా బీఫాం అందుకున్నారు. ఎంత కష్టమైనా భరిస్తానని, పామర్రును గెలిచి తెలుగుదేశం జెండాను ఎగరేసి, చంద్రబాబుకు కానుకగా అందిస్తానని సవాల్ చేశారు. నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న సమస్యలకు పసుపు జెండాతో మాత్రమే భరోసా అన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే కైలే అనిల్ అరాచకాన్ని అణగొక్కి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

# నీటి విషయంలో రాజకీయాలేంటి..?

**- పరిటాల కుటుంబం అలాంటి రాజకీయాలకు దూరం**

**- అధికారంలోకి రాగానే మా తొలి ప్రధాన్యం పేరూరు డ్యామే**

**- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత హామీ**



రాప్తాడు (చైతన్యరథం): ఒక మనిషి అనే వాడు నీటి విషయంలో రాజకీయాలు చేయ దని... కానీ వైసీపీ నాయకులు మాత్రం నీటి విషయంలో పార్టీలు చూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొత్త పల్లి మండలం ప్యాదిండి, చందమూరు, చిన్న పల్లి, హరియాన్ చెరువు గ్రామాల్లో పర్యటిం చారు. గ్రామాలకు వెళ్లిన పరిటాల సునీకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొన్ని చోట్ల పూల వర్షం మధ్య రోడ్ షో సాగింది. మరికొన్ని చోట్ల ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముం దుకు సాగారు. అలాగే టీడీపీ హయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. ఈ ఐదే ళ్లలో ఎంతటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్యాదిండి గ్రామంలో ఒక ప్పుడు పరిటాల రవి కాలనీ నిర్మించారని గుర్తు చేశారు. అతర్వాత గ్రామంలో చిన్న అభివృద్ధి కూడా చేయలేదని.. ఒక్కరికి కూడా హౌస్ సైట్స్ ఇచ్చిన దాఖలాలు కూడా లేవన్నారు. అందుకే టీడీపీ అధికారంలోకి వచ్చాక.. ఇక్కడ ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. మరోవైపు ఈ గ్రామంలో చాలా మందిని వైసీపీ నాయకులు తీవ్రంగా హింసించారని.. కేసులు పెట్టి.. స్టేషన్లలో కొట్టినా.. నాయకులు ఎవరూ వెనక్కు తగ్గకుండా టీడీపీతోనే ఉన్నారని గుర్తు చేశారు. వీరందరికీ తగిన ప్రధాన్యం ఉంటుం దని సునీత స్పష్టం చేశారు. మరోవైపు రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి లక్ష ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పి.. అదే నీటిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేశాడని ఆరోపించారు. పరిటాల కుటుంబం ఇలాంటి రాజకీయాలకు ఎప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మా తొలి ప్రధాన్యత పేరూరు డ్యాంకు నీరందించడమేనని స్పష్టం చేశారు.

**వైసీపీలో ఉండి మీరు ఏం సాధించారు.. ఆలోచించండి**

2019ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో కొంత మంది వైసీపీ నాయకులు భుజాన వేసుకుని ప్రకాష్ రెడ్డిని గెలిపించారని.. కానీ వారికి ఎలాంటి న్యాయం జరిగిందో ఒకసారి ఆలోచించుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలో కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలనుంచి 60 కుటుంబాల వైకాపా గ్రామ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత వారందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019లో చాలా మంది వైసీపీ నాయకులు చేసిన తప్పును తెలుసుకున్నారన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. ప్రకాష్ రెడ్డిని సొంత ఖర్చులతో గెలిపించి మీరు సాధించింది ఏంటని ప్రశ్నించారు. కనీసం మిమ్మల్ని నమ్ముకున్న వారికి న్యాయం చేశారా.. కనీసం మీరు ఒక్కపనైనా చేసుకున్నారా అన్నది ఆలోచించుకోవాలన్నారు. అందుకే అలాంటి పార్టీలో ఉండటం కంటే తెలుగుదేశం పార్టీలో గౌరవంగా ఉండవచ్చని సూచించారు.

# వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఖాళీ

**- టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారునాయక్**



మాచర్ల (చైతన్యరథం): గత ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం అనాడు జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేశాడని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని అన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ పూర్తిగా ఖాళీ కావడం ఖాయమన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాచర్ల నియోజకవర్గంలో పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చింది మొదలు దోచుకోవడం.. దాచుకోవడంపైనే దృష్టి పెట్టిందని, అవినీతిలో రాష్ట్రాన్ని ఏపీని మొదటి స్థానంలో ఉంచారని అన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడటమే కాకుండా... అక్రమ అరెస్టులు, హత్యలకు పాల్పడుతూ రాష్ట్రంలో అరాచకం సృష్టించారని అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్... దళితులుపై దమనకాండ సాగిస్తున్నారని ధారునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై నిత్యం దాడులకు పాల్పడుతూ 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న జగన్‌కు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధి అన్న లక్ష్యంతో పనిచేశామని, అహార శుద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టే ఎస్టీలకు 35%, మహిళా పారిశ్రామిక వేత్తలకు 45% రాయితీ కల్పించాం. ఇళ్ల నిర్మాణం కోసం గిరిజనులకు రూ.50వేల నుండి రూ.లక్ష వరకు అధనపు సహాయం అందించాం. గిరిజన గ్రామ పంచాయతీల్లో సమాచార సదుపాయాలను మెరుగుపర్చడానికి రూ.90 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో గిరినెట్ పథకం ద్వారా 184 మొబైల్ టవర్లను ఏర్పాటు చేశాం. 3.45 లక్షల మంది గర్భిణులకు, 7.40 లక్షల మంది బాలింతలకు గిరి గోరుముద్ద, 14.90 లక్షల మంది పిల్లలకు బాలామృతం 104 ఐసీడీఎస్ పరిధిలో పంపిణీ చేస్తే.. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వీటిని పూర్తిగా నిలిపివేశారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోజురోజుకు ప్రజల మద్దతు టీడీపీకి పెరుగుతుంటే వైసీపీ ఖాళీ అవుతుందన్నారు.

# చిన్న పరిశ్రమల ఉసురు తీసిన జగన్‌రెడ్డి

**- బొప్పూడి వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు, ఆహ్వానించిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి అయిదేళ్ల పాలనలో రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పూర్తిస్థాయిలో చితికిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీమంత్రి, కూటమి చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు. సుమారు 25లక్షల యూనిట్లతో 70లక్షలమందికి పైగా ఉపాధికల్పిస్తోన్న రంగం ఉసురు తీసిన పాపం ఊరికే పోదని హెచ్చరించారు. ఎం.ఎస్.ఎం.ఈ.లకు చెల్లించాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలే రూ. 4వేల కోట్లకు పైగా పేరుకుని పోయాంటే వైకాపా పాలన అరాచకమేంటో అర్థం చేసుకోవచ్చన్నారు ప్రత్తిపాటి. కొత్తగా దరఖాస్తుల్లో రూ. 3 వేల కోట్లతో కలిపితే చిన్న పరిశ్రమలకు రూ. 7వేల కోట్లకు పైగా ఎగనామం పెట్టారని, అలాంటి పరిస్థితుల్లో పరిశ్రమల మనుగడ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆదివారం చిలకలూరిపేట నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. చిలకలూరిపేట మండలం బొప్పూడికి చెందిన వైసీపీ 10 కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. పట్టణంలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ప్రత్తిపాటి. అనంతరం మాట్లాడిన ఆయన రాయితీ, ప్రోత్సాహకాలు నిలివేయడంతో పాటు కరెంటుబిల్లు, నీరు సరఫరా లేమి, కక్ష సాధింపు రాజకీయాలతో రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని, పెట్టుబడుల వాతావరణాన్ని జగన్ పూర్తిగా దెబ్బతీశారన్నారు. ఇలాంటి వ్యక్తి మళ్లీ అవకాశం అన్న ఆలోచన కూడా ఎవరి మనస్సుల్లో రావొద్దని విజ్ఞప్తి చేశారు.

# పార్టీ నిర్ణయమే శిరోధార్యం

**- వసంత కృష్ణ ప్రసాద్ గెలుపు కోసం పనిచేస్తా**

**- మాజీ మంత్రి దేవినేని ఉమా వెల్లడి**



మైలవరం (చైతన్యరథం): పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యమని, నియోజకవర్గంలో వసంత కృష్ణ ప్రసాద్‌కు పూర్తి సహకరించి భారీ మెజారిటీతో గెలిపిస్తానని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆదివారం మైలవరం కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ విజయవాడ రూరల్ గొల్లపూడిలోని దేవినేని ఉమామహేశ్వరరావు కార్యాలయానికి వెళ్లి తనకు మద్దతు తెలపాలని కోరారు. తన నామినేషన్ కార్యక్రమానికి రావాలని దేవినేని ఉమాను వసంత కృష్ణ ప్రసాద్ ఆహ్వానించారు. అనంతరం దేవినేని ఉమా మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ తీసుకున్న నిర్ణయం నాకు శిరోధార్యమని, వసంత కృష్ణప్రసాద్ నేను ఇద్దరం నియోజకవర్గంలోని ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటామని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం రాక్షస రాజ్యాన్ని తలపిస్తుందని, ఐదేళ్లుగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని దేవినేని ఉమా కోరారు. విజయవాడ పార్లమెంట్ లో కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరంలో వసంత కృష్ణ ప్రసాద్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ

# సమిష్టిగా పనిచేద్దాం.. పులివర్తి నానిని గెలిపిద్దాం

- రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు దిక్సూచి
- యువతా మేల్కోండి.. టీడీపీకి అండగా నిలవండి
- ఆత్మీయ సమావేశంలో డాలర్ దివాకర్ రెడ్డి



చంద్రగిరి చైతన్యరథం: చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ పులివర్తి నాని గెలుపుకు సమిష్టిగా కష్టపడి పనిచేసి గెలిపిద్దామని టిడిపి నేత, డాలర్స్ గ్రూపు అధినేత డాలర్ దివాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం తిరుపతి రూరల్ మండల పరిధిలోని కాలూరు కూడలిలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో టిడిపి జనసేన బిజెపి నాయకులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక దిక్సూచి లాంటి వ్యక్తిని, యువత మేల్కొని టిడిపికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.పదేళ్ల చెవిరెడ్డి పాలనలో చంద్రగిరి నియోజకవర్గం 20ఏళ్ల వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం.. భూకబ్జాలు మట్టి,ఇసుక,మాఫియా,భూ కబ్జాలు ఎక్కువ అయ్యాయని విమర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ.. నేను కూడా రెడ్డి కులస్థురాలుని రెడ్డి కులస్తులు అందరూ కూడా గొప్ప మనసుతో నా భర్త పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నానిని ) మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దేవర మనోహర్ మాట్లాడుతూ చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు.బిజెపి కన్వీనర్ పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ ఎన్నికలలో అక్రమాలకు పాల్పడితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని కోరారు. పోలింగ్ రోజున ప్రతి కార్యకర్త పోల్‌మేనేజ్మెంట్ ను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పులివర్తి వినిల్ మాట్లాడుతూ మా కుటుంబం చంద్రగిరి నియోజకవర్గానికి లోకల్.. మీకందరికీ అందుబాటులో ఉంటాం.. మా నాన్నను ఆశీర్వదించి గెలి పించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి యువత భారీ సంఖ్యలో టిడిపి పార్టీలో చేరారు. డాలర్ దివాకర్ రెడ్డిని కూటమి నాయకులు అభిమానులు యువత గజ పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# సైకో ప్రభుత్వం పోతుంది.. సైకిల్ వస్తోంది

- బెంగుళూరు టీడీపీ విభాగం, తెలుగు యువత ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



వెదురుకుప్ప చైతన్యరథం: రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ రావాలని బెంగుళూరు టీడీపీ విభాగం, తెలుగు యువత ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఆదివారం వెదురుకుప్పం మండలం దేవలంపేట నుండి ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ వరకు ఎమ్మెల్యే అభ్యర్థి వి.ఎం.థామస్, ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు అత్యధిక మెజారిటీతో గెలవాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అవినీతి, అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చిన జగన్‌పై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వ పతనం తప్పదన్నారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని, ఈ 2024లో టీడీపీ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వి ఎం థామస్ కుమారుడు రాహుల్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి రావిళ్ల లోకేష్, బట్టే చాణిక్య ప్రతాప్, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకొండలో కూటమిదే ప్రభంజనం

- నియోజకవర్గ కూటమి సభ్యుల సమన్వయ సమావేశంలో నేతల వెల్లడి
- పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జయకృష్ణ



పాలకొండ: వైసీపీ ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలతో ఎంతో ప్రసిద్ధి చెందిన పాలకొండ అన్ని విధాల అన్యాయానికి గురైందని, వీరఘట్టం లాంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతం సైతం వైసీపీ ఇసుక దోపిడీకి విలవిలలాడిందని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కొండా రెడ్డి నరహరి ప్రసాద్ విమర్శించారు. జగన్ రెడ్డి పాలనలో సీతంపేట ఐటీడీఏను నిర్వీర్యం చేసి గిరిజనులకు తీరని ద్రోహం చేశారని దుయ్యబట్టారు. పాలకొండ నియోజకవర్గలోని సీతంపేట మండల కేంద్రలో ఎన్డీఏ కూటమి సభ్యుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నుంచి కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..వైసీపీ ఎమ్మెల్యే కొత్తవలస జాతీయ రహదారికి ప్రక్కనే ఎంతో విలువైన 30ఎకరాల ప్రభుత్వ భూమని కబ్జా చేసిందని అన్నారు. పాలకొండ, అన్నవరం, నేరడి, వీరఘట్టం మండలాల్లో అక్రమ ఇసుక దందా నడుపుతూ..వందలాది కోట్లు కూటబెట్టారని విమర్శించారు. పాలకొండ ప్రభుత్వ అసుపత్రి సమీపంలోని ఎంతో విలువైన భూమిని తన అనుచరులతో కబ్జా చేయించారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఏజెన్సీ ప్రాంతాలు దోపిడీకి గురయ్యాయి. గిరిజనులు అన్ని విదాల నిరాధారణకు గురై దిక్కుతోచని స్థితిలో కిట్టుమిట్టాడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని టీచర్ల ఉద్యోగాలను గిరిజనులతోనే భర్తీ చేయాలని గతంలో టిడిపి ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెం.3ను సుప్రీంకోర్టు రద్దు చేస్తే జగన్ రెడ్డి కనీసం పట్టించుకోలేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో గరిజనుల అకాల మరణాలు అందోళన కలిగించే రీతిలో ఉన్నాయి. కూటమి సభ్యుల్లో అభిప్రాయ భేదాలున్నా జగన్ రెడ్డిని సి.ఎం పీఠం నుంచి దించాలంటే అందరం కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. సీతంపేటలోని 68 వేల ఓట్లను కూటమి అభ్యర్థి గ్లాసు గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాలకొండలో ఉపాధి లేక ప్రక్క రాష్ట్రాలకు గిరిజనులు వలసపోతున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశంకు చెందిన ముగ్గురు మాజీ ఎంపీపీలు, ఒక జెడ్పీటీసీ, పదిమంది సర్పంచ్‌లు, ఐదు మంది ఎంపీటీలు పాల్గొన్నారు. వారిలో ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందన్ రావు, సీతంపేట మండల అధ్యక్షుడు తోట ముకలింగం, ఏపీపీ సవరయ్య, మాజీ ఎంపీపీ ధమయంతి, గిరిజన నాయకులు సోమ్లా నాయక్, వెంకటపతి, మల్లేశ్వర్ రావులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): కొత్తపేట గ్రామం కొప్పిశెట్టివారి వీధి, పనసలదొడ్డి, పెద్దమెరక ప్రాంతాల్లో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తనను, గంటి హరీష్ ను గెలిపించాలని సత్యానందరావు కోరారు. ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కొప్పిశెట్టివారి వీధి, పనసలదొడ్డి పెద్దమెరక లలో మహిళలు పలికిన ఘనస్వాగతం ఉమ్మడిపార్టీ గెలుస్తుందనడానికి సంకేతమని, వారే ముందుండి ప్రచారాన్ని నడిపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రత్యేకంగా మహాశక్తి పథకాలను పెట్టి వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మండల మరియు గ్రామ, కొప్పిశెట్టివారి వీధి, పనసలదొడ్డి, పెద్దమెరక తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ఓటమే బ్రాహ్మణుల ధ్యేయం

- జగన్ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం
- తిరుపతి వేదికగా బ్రాహ్మణ సాధికార సమితి సమన్వయ కమిటీ సమావేశం
- ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి

తిరుపతి (చైతన్యరథం): ఏపీలో అరాచకం సృష్టిస్తున్న వైసీపీ రాక్షస పాలనను అంతమొందించడమే బ్రాహ్మణుల ధ్యేయమని ఏపీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు వెల్లడించారు. జగన్ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా తమంతా పనిచేస్తామని సాధికార సమితి సభ్యులు వెల్లడించారు. ఆదివారం తిరుపతిలో బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో పలువురు ముఖ్య నేతలు పాల్గొని తమ భవిష్యత్తు కార్యచరణపై చర్చించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులతో కలిసి ఏపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చిరామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుచ్చిరామ్ ప్రసాద్ మాట్లాడుతూ... గత టీడీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదేళ్లలో బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.500 కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో 45 వేల మంది పేద బ్రాహ్మణులకు పింఛన్లు అందిస్తే... ఈ వైసీపీ ప్రభుత్వంలో ఆ సంఖ్య పది వేలకు పరిమితమైందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బ్రాహ్మణులకు తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ. 1,000 కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని... ఆ హామీని తుంగలో తొక్కడమే కాకుండా... బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. నాడు టీడీపీ హయాంలో బ్రాహ్మణ పిల్లల చదువులకు వేదవ్యాస పథకంతో ఆర్థికసాయం, కళ్యాణమస్తుతో పెళ్ళి కానుక ఇచ్చామన్నారు. గాయత్రి విద్యా పథకం ద్వారా పేద బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు అందించామన్నారు. ఇలా నాడు టీడీపీ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దఎత్తున కృషి చేసిందని, కానీ వైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిందన్నారు. జగన్ పాలనలో ఆలయాలపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, అర్చకులపై వైసీపీ నాయకులు బరితెగించి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఏపీలో వైసీపీ సైకోల చర్యలు పరాకాష్టకు చేరుకున్నాయని, దుర్మార్గమైన ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే అందుకు ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి ఇంటికి పంపించాలని బుచ్చిరామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత భానుప్రకాష్ రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కమిటీ మెంబర్ చిత్రపూరి హనుమంతరావు, ఏపీ ఎస్ఎస్ఎస్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సత్యవాడ దుర్గప్రసాద్, బ్రాహ్మణ సమితి మాజీ డైరెక్టర్ సురేష్, ఏపీ ఎస్ఎస్ బ్రాహ్మణ అధ్యక్షులు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

